


నేటిధాత్రి®
22ND ANNIVERSARY
నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం
తెలుగు వార్త పత్రిక
ఆదివారం 30-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 140 రూ॥ 6.00



CREDAI HYDERABAD





# క్రెడాయి క్రిమినల్ వేస్ట్! ప్రాపర్టీ షో ప్లాఫ్ షో !



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888

## క్రెడాయి దంతా బడాయే..ముచ్చట్లన్నీ ఉత్తయే!







- ఓ వైపు 22 ఏ మీద రచ్చ జరుగుతోంది.
- నగరం చుట్టూ నిషేధిత భూములు గుర్తించారు.
- అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తోంది!
- ఇప్పటికే కొన్నవాళ్లు లబోదిబో మంటున్నారు.









- ప్రాపర్టీ షో లో కంపెనీల మాటలు వింటే మునుగుడే!
- అమ్ముకుంటారు..అవుతల పడతారు?
- కొన్న వాళ్ళు లబోదిబో మంటారు.
- సామాన్యుని చెమట కష్టం మింగుతున్నారు.
- కన్నీళ్లను కూడా రియల్ వ్యాపారులు జుర్రుకుంటున్నారు.
- కొనుకున్న వాళ్ళ జీవితాలలో మంటలు పెట్టారు.
- నమ్మినందుకు నిండా ముంచారు.
- కొనుక్కున్నందుకు కొరివి పెట్టుకునేలా చేస్తున్నారు.
- సామాన్యుడు బతుకు అడివడివి చేస్తున్నారు.
- ప్రాపర్టీ షోలు పెట్టి కంపెనీలను ప్రమోట్ చేస్తారు.
- ప్రాఫిట్ లను పంచుకుతింటారు.
- కొనుక్కున్నవాళ్లు కాళ్ళు అరిగేలా తిరిగినా కనికరం చూపరు.
- ప్రజల సొమ్ముతో సోకులకు పోతారు.
- రూపాయి పెట్టుబడి పెట్టి పదింతల ప్రాఫిట్ పొందుతారు.
- అయినా నిజాయితీ లేని వ్యాపారం చేస్తారు.
- ప్రజలకు కనికట్టు కట్టి కూడబెట్టుకున్న సొమ్ముకు రెక్కలు కట్టిస్తారు.
- జనం సొమ్ము జేబుల్లో వేసుకుంటారు.
- అభివృద్ధి అంటే ఆకాశం లో మేడలని చూపిస్తారు.
- కొన్నవారిని ఆర్థికంగా పాతాళానికి తొక్కేస్తారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- హైదరాబాద్ చుట్టూ నిర్మాణం చేసిన కొన్ని వేల అపార్ట్మెంట్లు ఖాళీగా వున్నాయి.
- అమ్మకానికి నోచుకోక పడావు పడి పోతున్నాయి.
- వాటికే దిక్కు లేదు... కొత్తగా భరోసా ఇచ్చే వారు ఎవరు?

## .అంతా తూచ్...ప్రాపర్టీ షో హుష్!?

హైదరాబాద్, నేటిధాత్రి:

పైకి కనిపించేందంతా కనకం కాదు. శునకం కుర్చీలో కూర్చుంటే రాజు కాదు. క్రెడాయ్ షోలో ప్రాపర్టీ బుక్‌చేసుకున్నంత మాత్రాన అది నీదైపోదు. ఆ ప్రాపర్టీ జీవితాంతం నీ సొంతం కాకపోవచ్చు? ఎందుకంటే క్రెడాయ్ అనేది నీకు భరోసా ఇచ్చే సంస్థ కాదు. అది జస్ట్ అసోసియేషన్ మాత్రమే. ఆర్గనైజేషన్ కాదు. ప్రాపర్టీ షోలో పాలు పంచుకునే సంస్థలన్నీ క్రెడాయికి లోబడి పని చేయవు. అలాగని క్రెడాయికి ఎలాంటి బైలా వుండదు. కేవలం అదొక ప్రదర్శన వేదిక మాత్రమే. దేశంలోని రియల్టర్లంతా కలసి ఏర్పాటు చేసుకున్న ఓ సంఘం మాత్రమే. దాన్ని చూసి, ఆ పేరు చూసి, ఆ షోలో చెప్పే మాటలు నిజం కాదు. అందులో పది శాతం కూడా వాస్తవాలు వుండదు. కేవలం వ్యాపార వృద్ధి కోసం జరిగే మాయా మశ్చీంద్ర ఇంద్ర జాలం. అంతే?? ప్రభుత్వ పెద్దలు, మంత్రులు వచ్చి ఆ షోలను ప్రారంభించినంత మాత్రాన ప్రభుత్వానికి ఆ షోలకు సంబంధం వుండదు. ప్రాపర్టీ షోలో పాలుపంచుకునే సంస్థల నుంచి ప్రజలు ప్రాపర్టీలు కొంటే మాది గ్యారెంటీ అని ప్రభుత్వం చెప్పదు. క్రెడాయి భరోసా ఇవ్వదు. జస్ట్ అది జంబలకిడి పంబ. జనం నెత్తిన అదును చూసి పెట్టే పెద్ద బండ. కలిసి ప్రచారం చేసుకుందాం..విడివిడిగా అమ్ముకుందాం. జనం సొమ్ముతో జల్సాలు చేద్దాం. ఆస్తులు పెంచుకుందాం. వ్యాపార సామ్రాజ్యం విస్తరించుకుందాం. అలా దేశమంతా భూ వ్యాపారం చేద్దాం. జనం చెవుల్లో పువ్వులు పెట్టేద్దాం. పది రాష్ట్రాలలో తమ వ్యాపారం వుందని చెప్పుకుందాం? అందమైన బ్రోచర్లు చూపించి బోల్తా పడేద్దామని అందరూ అనుకొని ఒక చోట చేరుకొని చేసుకునే వ్యాపార వైబోగమే క్రెడాయ్ షో? జనానికి నమ్మకం పోయినా సరే అమ్మకాల కోసం కనికట్టు వ్యాపారం చేద్దామని షోలు ఏర్పాటు చేసుకుంటే జనం ఎగేసుకొని వచ్చే కాలం పోయింది. ప్రాపర్టీ షోలు పెడుతున్నాం ప్రజలారా పరుగెత్తుకు రండి వచ్చే అనే కాలం కాదు. క్రెడాయి షోలో ప్రాపర్టీ బుక్ చేసుకుంటే రకరకాల బహుమతులు, ఆఫర్లు అని ఊదరగొట్టినా జనం వచ్చే కాలం కాదు. గత 20 సంవత్సరాలుగా పెడుతున్న షోలు వేరు. ఇప్పుడు పెడుతున్న షోలు వేరు. అప్పుడు జనం అమాయకులై వచ్చారు. ఇప్పుడు అసలు విషయం తెసుకున్నారు. రాష్ట్రంలో ఏం జరగుతుందో అనుభవిస్తున్నారు. అభం శుభం తెలియన ప్రజలను నమ్మించి ప్రాపర్టీలు అమ్ముకొని, చేతులు దులుపుకున్నారు. చెరువులు, అసైన్డ్ భూములు ఆక్రమించుకొని రియల్ వ్యాపారం సాగించారు. ఇప్పుడు హైడ్రా వచ్చింది. రియల్ వ్యాపారుల మోసం కారణంగా అమాయకులైన ప్రజలు బలౌతున్నారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతీలో భాగంగా తెచ్చిన 22ఏ చెబుతుంతో ప్రజలకు తెలియంది కాదు. మేడ్చల్ జిల్లా, హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాలో ఏది 22ఏలో వుందో ఎవరికీ తెలియదు. మేడ్చల్ జిల్లా మొత్తం22ఏలో వుందంటున్నారు. క్రయవిక్రయాలకు తావులేదంటున్నారు. ఇక రంగారెడ్డి జిల్లాలో ఏది అసైన్డ్ స్థలమో, ఏది భూదాన్ భూమో, ఏది చెరువు శిఖంలో వుందో జనానికి తెలియదు. అమ్ముకునేవారికి అన్నీ తెలుసు. అయినా అమ్మేస్తుంటారు. ఒకప్పుడు లేక్ వ్యూస్ అంటూ చెరువుల పక్కన శిఖం భూములను కొనుగోలు చేయడం? చెరువులను బాగు చేస్తామని చెప్పి ఆ భూములను కొనుగోలు చేశారు. కొంత మంది ఆక్రమించారు. రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. అన్నీ పక్కగా చేసుకున్నామని చెప్పి ఎంతోమందని మోసం చేసిన కంపనీలున్నాయి. బారీ వర్షాలు పడినపడు వాన నీళ్లన్నీ మళ్లీ ఆ చెరువు ప్రదేశాలకు రావడం, హైరేజ్ బింల్డింగుల మధ్యలోకి నీళ్లు రావడం చూస్తూనే వున్నాం. అవే ప్రదేశాలలో నిర్మాణ ంచేసిన విల్లాలన్నీ వానలకు మునిగిపోవడం చూశాం. ఇలా ప్రభుత్వ భూములు, చెరువు శిఖాలు ఆక్రమంచుకొని నిర్మాణాలు చేసి జనం నెత్తినతల నొప్పులు పెట్టేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం వచ్చిన హైడ్రా చేస్తున్న జల్లింలో అన్యాక్రాంతమైన భూములను గుర్తించడం జరుగుతోంది. బిల్డర్ల చేతుల్లో మోసపోయిన అమాకులు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసి, అదికారులను మచ్చిగ చేసుకొని ఆక్రమించుకున్న భూముల మీద హైడ్రా దండయాత్ర చేస్తూనే వుంది. తాజాగా 22ఏ జీవో వచ్చింది. ఇప్పుడు ప్రాపర్టీ షోలు ఏర్పాటు చేసి ఇంకా ఎవరు మిగిలి వున్నారని మోసం చేయాలనుకుంటున్నారు. ఆనాడే నీతిగా, న్యాయంగా , ధర్మంగా వ్యాపారం సాగిస్తే కొనుక్కున్న ప్రజలకు ఈ ఇబ్బందులు వుండేవికాదు. కోట్లు పోసి కొనుక్కున ప్రాపర్టీలతో జీవితం తలకిందులు చేసుకునేవారు కాదు. అయినా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రియల్ వ్యాపారాలు నిర్మాణం చేసిన కొన్ని వేల అప్పార్టు మెంట్లు అమ్ముడుపోక బోసి పోతున్నాయి. వాటిని కొనుగోలు చేయడానికే ఎవరూ ముందుకు రావడం లేదు. నిర్మాణం చేసినవి అమ్ముడు పోవడంలేదు. చేసిన అప్పులు తీరడం లేదు. జనం నమ్మింత కాలం మోసం చేయగలిగారు. అదే పని దశాబ్దాల పాటు చేసుకుంటూ పోతే ఎక్కడో ఒక దగ్గర ఫుల్‌స్టాప్ పడక తప్పదు. ఒకప్పుడు చిన్న ప్రాపర్టీ కొనుగోలు చేయాలనుకునేవారు షోలకు హజరై కొనుగోలు చేసుకోవడానికి ఆసక్తి చూపేవారు. ఎందుకంటే ఆ షోలను ప్రభుత్వ పెద్దలు లాంచ్ చేయడం వల్ల జనం నమ్మేవారు. ఇప్పుడు ప్రాపర్టీ షోలంటే పాలక పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు రమ్మన్నా రావడం లేదు. జనం ఎక్కడ తిట్టుకుంటారో అని హజరు రావడం లేదు. దాంతో ఎన్ని ప్రాపర్టీ షోలు ఏర్పాటు చేసిన ఒక్కరుకూడా వచ్చి తొంగి చూసే పరిస్దితి లేదు. ప్రాపర్టీ షోలు నిర్వహించి, జనాన్ని నమ్మించి వెళ్లిపోతామంటే కుదరదు. క్రెడాయ్ సంస్థ అనేది ప్రతి అమ్మకానికి భరోసా ఇవ్వగలదా? ప్రాపర్టీ షోలో పాలు పంచుకునే అన్ని రియల్ కంపనీల నుంచి కొనుగోలు చేసే ప్రాపర్టీలకు తమ అసోసియేన్‌ది బాధ్యత అని ప్రకటించగలదా? సాధ్యమౌతుందా? ప్రతి డ్యాక్యుమెంటు సరిగ్గా వుందని, ఏ మాత్రం పొరపాటు జరిగినా తాము బాధ్యత తీసుకుంటామని చెప్పగలుతుందా? ప్రజలను మోసం చేస్తే ఆ సంస్దల నుంచి ముక్కు పిండి బాధితుల తరుపున నిలబతామని అగ్రిమెంట్లు రాసివ్వగలరా? అందకు ప్రభుత్వ అనుమతి పొందగలరా? ప్రాపర్టీ షోలో పాలు పంచుకుంటున్న అన్ని సంస్థల భూములకు అన్ని రకాల అనుమతులు వున్నా, అది ప్రభుత్వ భూములు కాదని, నిర్ధారించే బాధ్యతను క్రెడాయ్ తీసుకుంటుందా? ప్రీ లాంచ్ ఆఫర్ల పేరుతో ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసే సంస్థలు చేసే మోసాన్ని తమ భుజాల మీద క్రెడాయ్ వేసుకుంటుందా? ప్రభుత్వ పరంగా గారెంటీని ప్రకటింపజేగలుగుతుందా? రియల్ వ్యాపారులు అమ్ముకొని, అవతల పడకుండా తమదే పూర్తి హమీ అని పత్రాలు అందజేయలరా? ఇకపై అమ్మబోయే ప్రతి ప్రాపర్టీ 22ఏలో లేదన్న సర్టిఫికెట్ చూపించి మరీ అమ్మగలరా? వాటిపై తహసిల్దార్‌లు, రిజిస్ట్రార్లు, మున్సిపల్ శాఖల నుంచి ఎన్‌వోసిలు ఇప్పించగలరా? ఇన్ని సందేహాలు ఎవరు తీర్చాలి. ఎవరు భరోసా కల్పించాలి? అందుకే ఇదంతా తూచ్ అని జనం అనుకుంటున్నారు. ప్రాపర్టీ షో అనేది ఒక హుష్ కాకీ చెప్పుకుంటున్నారు. భూదాన్ భూమలు, అసైండ్ భూములు, రైతులను మాయ చేసి ఆక్రమించుకున్న భూములు , చెరువుల శిఖాలు ఇలా ఇప్పటికే వ్యాపారం పేరుతో సామ్రాజ్యాలు నిర్మాణం చేసుకున్నారు. కాని కొనుక్కున్న పాపానికి సర్వస్వం కోల్పోయి జనం రోడ్డున పడుతున్నారు. రూపాయి రూపాయి దాచుకొని ప్రాపర్టీలు కొనుక్కుంటే బికారీలౌతున్నారు. నీడ కోసం కష్టాలు పడి కొనుక్కుంటే గూడులేని పక్షులౌతున్నారు. ఇంత జరగుతున్నా ఇంకా కొంత మంది అమాయులు మోసపోతూనే వున్నారు. హైరేజ్ బిల్డింగుల మోజుతో జనం కొనుగులు చేస్తున్నారు. అక్కడ కూడా బిల్డింగ్‌లు పూర్తికాకుండానే హండోవర్ చేస్తున్నారు. చేతులు దులుపుకుంటున్నారు. కనీసం మంచినీటి సరఫరా లేకుండా, మురికి సాఫీగా పోకుండా హైరేజ్ పరిసర ప్రాంతం మురికి కూపాలౌతున్నాయి. కనీసం బిల్డింగులకు గేట్లు కూడా పెట్టకుండా బిల్లర్లు తప్పించుకుంటుంటే దిక్కులేక ఆ బిల్డింగ్‌లో వున్న వాళ్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. ఇలా జనం బతుకులు బుగ్గి పాలయ్యేలా చేస్తున్న సంస్థలను నమ్మి, షోలు పెడితే పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు? ఒకప్పటి హిట్ షో..ఇప్పుడు ప్లాఫ్ షోగా మారిపోయింది. క్రెడాయి బడాయి మాటల మీద నమ్మకంపోయింది???



నిష్పాక్షిక వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 30-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 140 రూ॥ 6.00






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888









# వెయ్యిరోజుల కాంగ్రెస్ పాలనపై వెల్లువెత్తుతున్న అసంతృప్తి



- ఆరు గ్యారంటీల అమలులో విఫలం
- 22ఏ భూముల వివాదం
- పీకకు చుట్టుకున్న ఫీజు రీయింబర్స్ మెంట్
- నిరుద్యోగ భృతిపై చేతులెత్తేసిన ప్రభుత్వం
- కౌలు రైతుల గుర్తింపులో సాంకేతిక ఇబ్బందులు
- భరోసా ఇవ్వని రైతు భరోసా
- సెప్టెంబర్ 2నుంచి వారం పాటు నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు
- ఆందోళన బాటలో బీజేపీ
- ప్రభావం చూపని ప్రభుత్వ ఎదురుదాడులు
- ప్రభుత్వ బలహీనతను సొమ్ము చేసుకుంటున్న బీఆర్ఎస్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణలో అధికార మార్పిడి జరిగి, కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి వెయ్యి రోజులు పూర్తవుతున్న వేళ రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. "ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాలు, 13 డిక్లరేషన్లు" అంటూ వంద రోజుల్లోనే మార్పు తెస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్ర భుత్వం, వెయ్యి రోజులు గడిచినా ఒక్క ప్రధాన హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేకపోయిందని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా "చార్జ్‌షీట్" విడుదల, "బాకీ కార్డుల" పంపిణీతో పోరుబాటకు సిద్ధమైంది.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను ఎండగడుతూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 8 వరకు ఏడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలను ప్రకటించింది. "బీఆర్ఎస్ జంగ్ సైరన్ -కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాల పాలనపై సమర శం ఖం" పేరుతో ఈ నిరసనలు సాగనున్నాయి. అధికారిక నిరసనల కంటే ఒక రోజు ముందే అంటే సెప్టెంబర్ 1న, తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఒక "ఛార్జ్‌షీ ట్" విడుదల చేస్తుంది. 2వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారంటీల అమలు వైఫల్యంపై ధర్నాలు నిర్వహిస్తారు. కాంగ్రెస్ మోసాలను తెలియజేసేలా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ప్రజలకు "బాకీ కార్డులు" పంపిణీ చేస్తారు. 3న నియోజకవర్గాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి సాగునీరు, విద్యుత్, యూరియా కొరత, రుణమాఫీ మరియు పంట భీమా లసుగుల పై చర్చిస్తారు. హైదరాబాద్‌లో సెక్షన్ 22ఏ (నిషేధిత భూముల జాబితా) గందరగోళంపై నిరసనలు చేపడతారు. 4న రూ. 2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల పెండింగ్ బకాయిలపై మహిళలు మరియు దివ్యాంగులతో ప్రత్యేక నిరసన సభలు నిర్వహిస్తారు. 5న రూ. 12,000 కోట్లకు పైగా నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్, అస్తవ్యస్తమైన జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భఅతి వంటి అంశాలపై యువత, విద్యార్థి విభాగాలతో కలిసి నిరసనలు తెలుపుతారు. సింగరేణి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. 6న హైదరాబాద్‌లో త్రాగునీరు, వీధి దీపాలు, భద్రత, ట్రాఫిక్ సమస్యలను ఎండగడుతూ భారీ ఆ టో రిక్షా ర్యాలీ నిర్వహిస్తారు. గ్రామాల్లో పారిశుధ్య లోపాలపై నిరసనలు ఉంటాయి. 7న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా మరియు మండల కేంద్రాల్లోని ప్రజావాణి కార్యాలయాల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేస్తారు. 8న అన్ని జిల్లా కేంద్రాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి, వారాంతపు నిరసనల ప్రజా స్పందనను సమీక్షిస్తారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పిస్తారు. ఈ 7 రోజుల కార్యక్ర మాల అనంతరం, సెప్టెంబర్ 10న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయనున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ పూర్తి సంఘీభావం ప్రకటించి, ఆయా కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గనాలని నిర్ణయించింది.


## పూర్తి స్థాయిలో అమలు కాని ఆరు గ్యారంటీలు

గత ఎన్నికల ప్రచారంలో అత్యంత ఆకర్షణీయంగా నిలిచిన 'ఆరు గ్యారంటీలు' నేటికీ పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయికి చేరలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మొదటి గ్యారంటీ అయిన మహాలక్ష్మి పథకం కింద హిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అమలవుతున్నాయి. అయితే, అత్యంత కీలకమైన నెలకు రూ. 2,500 నగదు బదిలీ హామీ ఇంకా ప్రారంభం కాలేదు. రెండో వాగ్దానం కింద రైతు భరోసా కింద రైతులకు మరియు కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరాకు రూ. 15,000 పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12,000 ఆర్థిక సాయం మరియు వరి పంటకుక్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వ 'రైతు బంధు' స్థా నంలో దీనిని తీసుకువచ్చినా, అర్హత నిబంధనల మార్పులు మరియు సాంకేతిక కారణాల వల్ల పూర్తిస్థాయి అమలు వాయిదా పడుతూ వస్తోంది. 2026-27 బడ్జెట్‌లో దీనికి నిధులు కేటాయించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఇంకా చాలా మందికి అందలేదు. మూడవ వాగ్దానమైన గఅహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలి. ఈ పథకం అమలులో ఉంది. అయితే వైట్ రేషన్ కార్డ్ మరియు ఆధార్ లింకేజ్ తప్పనిసరి చేయడంతో, లబ్ధిదారుల ఎంపికపై కొన్ని పరిమితులు వచ్చాయి.నాల్గవ వాగ్దానం ఇందిరమ్మ ఇళ్లు. దీని కింద ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలంతో పాటు నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం.తెలంగాణ ఉ ద్యమకారులకు 250 చదరపు గజాల ఇళ్ల స్థలం ఇవ్వాలి. ఈ పథకం కింద లబ్ధిదారులగుర్తింపు మరియు నిధుల మంజూరు ప్రక్రియ అట్టడుగు స్థాయిలో నెమ్మదిగా సాగుతోంది. ఐదవ వాగ్దానమైన యువ వికాసం కింద విద్యార్థుల కాలేజీ ఫీజుల కొరకు రూ. 5 లక్షల విలువైన 'విద్యా భరోసా కార్డు', ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి. విద్యా భరోసా కార్డ్ పథకం ఇంకా పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. మరోవైపు రూ. 12వేల కోట్లకు పైగా పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వివాదంగా మారింది. ఆరవ వాగ్దానం చేయూత కింద వఅద్ధులు, విధవలు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు మరియు ఇతరులకు నెలవారీ పెన్షన్ రూ. 4వేలకు పెంపు, వికలాంగులకు నెలవారీ పెన్షన్ రూ. 6వేలకు పెంపు, 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' కింద ఉ చిత వైద్య బీమాను రూ. 10 లక్షలకు పెంపు వర్తింపజేయాలి. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచారు. కానీ, సామాజి క పెన్షన్లను రూ. 4వేలు మరియు రూ. 6వేలకు పెంచే హామీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు.




## ఆరు గ్యారంటీలకు బడ్జెట్ కేటాయింపుపై రచ్చ

ప్రభుత్వం తన 2026-27 వార్షిక బడ్జెట్‌లో ఆరు గ్యారంటీల అమలు కోసం రూ. 50,713 కోట్లు కేటాయించిం ది. ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలంటే ఏడాదికి కనీసం రూ. 1 లక్ష కోట్లకు పైగా అవసరమవుతుందని ఆర్థిక నిపుణులు చెప్తుంటే, ప్రభుత్వం కేవలం రూ. 50,713 కోట్లు మాత్రమే కేటాయించడం ప్రజలను వంచించడమేనని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీకి బడ్జెట్‌లో నిర్దిష్టంగా నిధులు కేటాయించకపోవడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుబడుతోంది. గత ప్రభుత్వం రైతు బంధు కింద ఎకరాకు రూ. 10వేలు చొప్పున దాదాపు రూ. 15వేల కోట్లకు పైగా నేరుగా ఇచ్చేది. కాంగ్రెస్ ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి, బడ్జెట్‌లో రూ. 18వేల కోట్లు మాత్రమే కేటాయించింది. కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న సాయంపై స్పష్టత లేకపోవడం, రుణమాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడంతో రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. విద్యా రంగానికి రూ. 27,663 కోట్లు కేటాయించినట్లు చెప్తున్నా, గత రెండేళ్లుగా పేరుకుపోయిన రూ.12వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తీర్చడానికి ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు చూపిం చలేదు. దీనివల్ల ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థులు రోడ్డుపైకి వ చ్చే పరిస్థితి ఏర్పడిందని విమర్శిస్తున్నారు. మూసి నది పునరుజ్జీవనం, మెట్రో విస్తరణ వంటి భారీ ప్రాజెక్టుల ప్రకటనలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో నిధుల విడుదల లేదని విపక్షాలు అంటున్నాయి. అలాగే 22ఎ (నిషేధిత జాబితా) లో ఉన్న భూముల సమస్య పరిష్కారానికి రెవెన్యూ సంస్కరణల నిధులు కరువయ్యాయని బీజేపీ ఆరోపిస్తోంది.వెయ్యిరోజులు గడిచినా ప్రధాన హామీలు (రూ. 2,500 మహిళా సాయం, రూ. 4,000 పెన్షన్, రైతు భరో సా) పూర్తిస్థాయిలో అమలు కాలేదని, కాంగ్రెస్ ప్రజలను వంచించిన ద ని భారత్ రాష్ట్రీయ సమితి(బీఆర్ ఎస్) సెప్టెంబర్ 2 నుండి రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది.




## 22ఎ నిషేధిత జాబితాపై రగడ

సెక్షన్ 22ఎ (నిషేధిత భూముల జాబితా) అంశం ప్రస్తుతం అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్షాల (బీఆర్ఎస్, బీజేపీ) మధ్య తీవ్రమైన రాజకీయ యుద్ధానికి దారితీసింది. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి వంటి జిల్లాల్లో వేలాది ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు, హౌసింగ్ కాలనీలు ఒక్కసారిగా 22ఎ నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో భూయజమానులు ఇబ్బందులు పడుతున్నారు. నిజానికి రిజిస్ట్రేషన్ల చట్టం-1908 లోని సెక్షన్ 22ఎ ప్రకారం ప్రభుత్వ భూములు, అటవీ భూములు, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములు మరియు ప్రభుత్వంచే కేటాయించబడిన భూముల అమ్మకాలు, కొనుగోళ్లను నిషేధిస్తారు. గత ప్రభుత్వం రికార్డుల డిజిటలైజేషన్ మరియు ధరణి పోర్టల్ ప్రక్షాళన చేసిన సమయంలో.. ఒకే సర్వే నంబర్‌లో కొంత భాగం ప్రభుత్వభూమి, మరికొంత ప్రైవేట్ పట్టా భూమి ఉన్నచోట, సాంకేతిక లోపాలతో మొత్తం సర్వే నంబర్‌ను 22ఎ పరిధిలోకి నెట్టేశారు. దీనివల్ల దశాబ్దాలుగా క్రమబద్ధమైన పట్టాలు కలిగి ఉండి, ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న సామాన్యుల ఆస్తులు కూడా రాత్రికి రాత్రే 'నిషేధిత జాబితా' లోకి చేరిపోయాయి. ఈ గందరగోళం వల్ల తమ సొంత స్థలాలు, ఇళ్లను అత్యవసర అవసరాలకు (పిల్లల చదువులు, పెళ్లిళ్లు, వైద్యం) అమ్ముకుందామన్నా రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో పత్రాలు స్వీకరించడం లేదు. 22ఎ జాబితాలో భూమి ఉందన్న కారణంతో బ్యాంకులు ఎలాంటి గఅహ రుణాలు లేదా మార్ట్‌గేజ్ లోన్లు ఇవ్వడం లేదు. హైదరాబాద్ చుట్టుపక్కల వందలాది వెంచర్లు ఈ వివాదంలో చిక్కుకోవడంతో కొనుగోలుదారులు, బిల్డర్లు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు.

ఈ ప్రజాసమస్యను అస్త్రంగా చేసుకుని విపక్షాలు ప్రభుత్వంపై ముకుమ్మడి దాడికి దిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ప్రైవేట్ పట్టా భూములను 22ఎ జాబితాలో చేర్చిందని బీఆర్ఎస్ సీనియర్ నేత టి. హరీష్ రావు ఆరోపించారు. ఉదాహరణకు ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లిలో రైతుల 300 ఎకరాల పట్టా భూములను ఈ జాబితాలోకి నెట్టడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రియల్ ఎస్టేట్ మాఫియాకు లబ్ధి చేకూర్చేందుకు, సదరు భూయజమానుల నుంచికమిషన్లు వసూలు చేయడానికే ఈ గందరగోళాన్ని సఅష్టించారని, దీనిపై సిట్టింగ్ జడ్జితో జుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమస్య తీర్చకుంటే అసెంబ్లీ ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మరియు బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఈ 22ఎపేరుతో లక్షల కోట్ల రూ పాయల భూకుంభకోణానికి తెరలేపారని విమర్శించారు. రెవెన్యూ శాఖను కాస్తా "కలెక్షన్ సెక్షన్"గా మార్చేశారని ఎద్దేవా చేశారు. అధికార దుర్వినియోగంతో కొన్ని భూములను రాత్రికి రాత్రే 22ఎ నుంచి తొలగిస్తూ, మరికొన్ని ప్రైవేట్ ఆస్తులను అందులోకి చేరుస్తూ సామాన్యులను దోచుకుంటున్నారని ఆరోపించారు. 2014కు ముందు, తర్వాత 22ఎ పరిధిలోకి వచ్చిన భూములపై 'శ్వేతపత్రం' విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై బీజేపీ సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా దీక్షకు పిలుపునిచ్చింది. బీఆర్ఎస్ కూడా తన 7 రోజుల నిరసనల్లో భాగంగా సెప్టెంబర్ 3న రాష్ట్రవ్యాప్తంగా 22ఎ భూముల వివాదంపై నిరసనలు, రైతు సదస్సులు నిర్వహించనుంది.




## ప్రభుత్వం కౌంటర్ ఎటాక్

రికార్డుల డిజిటలైజేషన్ (ధరణి పోర్టల్ సమయం) లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చారి త్రక తప్పుల వల్లే ఈ గందరగోళం తలెత్తిందని ప్రభుత్వ వర్గాలు వాదిస్తున్నాయి. బ్రిటిష్ కాలం నాటి పాత పత్రాలు, అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) పాత రికార్డులను అప్‌డేట్ చేసినప్పుడు సాంకేతిక లోపాల వల్ల కొన్ని ప్రైవేట్ ఆస్తులు కూడా పొరపాటున ఈ జాబితాలోకి వచ్చాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివరణ ఇచ్చారు. జమైన పట్టా భూములు కలిగి ఉండి ఇబ్బంది పడుతున్న వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసింది. అర్హత ఉన్న కేసుల్లో ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కారం చూపిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.వివాదాస్పద పైగా భూములకు (సీఎస్-14, సీఎస్-7) సంబంధించి కోర్టు తీర్పులకు లోబడి 'కండిషనల్ రిజిస్ట్రేషన్ల'కుఅనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజల ఫిర్యాదుల కోసం 18005994788 హె ల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. అయితే ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోమని స్పష్టం చేసింది.


## ఫీజు రీయింబర్స్ మెంట్‌పై దుమారం

సిలబస్, విద్యార్థుల భవిష్యత్తును శాసించే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వివాదం ప్రస్తు తం అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ప్రతిపక్షాల (బీఆర్ఎస్, బీజేపీ) మధ్య తీవ్ర రాజకీయదుమారానికి దారితీసింది. దాదాపు రూ. 12,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు నిరసన బాట పట్టాయి, దీనిని విపక్షాలు ప్రధాన అస్త్రంగా మార్చుకున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలనుపూర్తిగా నిలిపివేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రావు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.బకాయిలు రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీనివల్ల ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు ఎంపికైన వేలాది మంది పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో

05లో




నేటిధాత్రి ®
నిష్పక్షపాత వార్తల సమాహారం
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక
ఆదివారం 30-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 140 రూ॥ 6.00










# Mounting Dissatisfaction with 1,000 Days of Congress Rule



- Failure to implement the 'Six Guarantees'
- Controversy surrounding '22-A' lands
- Fee reimbursement scheme in crisis
- Government backs out on unemployment allowance
- Technical hurdles in identifying tenant farmers
- 'Rythu Bharosa' fails to instill confidence
- BRS calls for week-long protests starting September 2
- BJP also gearing up for agitation
- Government's counter-attacks fail to make an impact
- BRS capitalizes on the government's vulnerabilities

**Hyderabad, NetiDhathri** :
As the Congress government completes 1,000 days in office following the change of power in Telangana, the state's political atmosphere has suddenly heated up. The main opposition party, BRS, is fiercely criticizing the current government—which came to power promising change within 100 days based on "Six Guarantees, 420 promises, and 13 declarations"—for failing to fully implement even a single major pledge despite 1,000 days having passed. Against this backdrop, the party is preparing for a confrontation starting September 1, featuring the release of a "charge sheet" and the distribution of "dues cards" across the state. Exposing the failures of the Congress government over the past 1,000 days, the BRS has announced a week-long series of state-wide protests from September 2 to September 8. These protests will be held under the banner: "BRS 'Jung Siren' – A Call to Battle Against Congress's 1,000 Days of Failure." A day prior to the official protests—on September 1st—the BRS will release a "charge sheet" at Telangana Bhavan detailing the failures of the Congress government. On September 2nd, dharnas (sit-in protests) will be organized at all constituency headquarters to highlight the failure to implement the "Six Guarantees." Large flex banners exposing Congress's deceptions will be displayed, and "dues cards" (baaki cards) will be distributed to the public. On the 3rd, meetings with farmers will be held across constituencies to discuss issues such as irrigation water, electricity supply, urea shortages, loan waivers, and flaws in crop insurance schemes. Protests regarding the confusion surrounding Section 22A (the list of prohibited lands) will be staged in Hyderabad. On the 4th, special protest meetings involving women and persons with disabilities will be conducted to address pending arrears for schemes like the Rs. 2,500 financial assistance, Kalyana Lakshmi, and Shaadi Mubarak. On the 5th, protests will be held alongside youth and student wings regarding issues such as over Rs. 12,000 crore in pending fee reimbursements, the chaotic job calendar, and unemployment allowances. Special programs are also planned for the Singareni and Adilabad regions. On the 6th, a massive auto-rickshaw rally will be held in Hyderabad to highlight issues concerning drinking water, streetlights, public safety, and traffic congestion; protests regarding poor sanitation will also take place in villages. On the 7th, representations and complaints regarding the Congress party's failures will be submitted to government officials at 'Praja Vani' (public grievance) offices in district and mandal headquarters across the state. On the 8th, media conferences will be held at all district headquarters to review the public response to the week-long protests; subsequently, representations will be submitted at statues of Dr. B.R. Ambedkar. Following this seven-day program, the BRS has decided to extend full solidarity to the protests planned by government employee and teacher unions across the state on September 10 and to participate actively in those events.

**'Six Guarantees' Not Fully Implemented**

Criticism is mounting that the 'Six Guarantees'—which were the highlight of the previous election campaign—have not yet been fully implemented at the grassroots level. Under the first guarantee, the 'Mahalakshmi' scheme, promises included monthly financial assistance of ¹ 2,500 for women, gas cylinders for ¹ 500, and free bus travel for women on TGSRTC buses; while the free bus travel and ¹ 500 gas cylinder schemes are currently in effect, the crucial promise of a monthly cash transfer of ¹ 2,500 has not yet commenced. The second promise, 'Rythu Bharosa,' pledged annual investment support of ¹ 15,000 per acre to farmers and tenant farmers, annual financial assistance of ¹ 12,000 to agricultural laborers, and a bonus of ¹ 500 per quintal for paddy crops. Although introduced to replace the previous government's 'Rythu Bandhu' scheme, its full-scale implementation has been delayed due to changes in eligibility criteria and technical issues. Despite funds being allocated in the 2026-27 budget, the benefits have not yet reached many people at the grassroots level. The third promise, 'Gruha Jyothi,' entails providing up to 200 units of free electricity to every household; while this scheme is currently in effect, mandatory linking of 'White' ration cards with Aadhaar has imposed certain limitations on beneficiary selection. The fourth promise is 'Indiramma Houses,' under which eligible, homeless poor are to receive a housing plot along with financial assistance of ¹ 5 lakh for construction. Additionally, Telangana movement activists are to be allotted 250-square-yard housing plots; however, the process of identifying beneficiaries and sanctioning funds under this scheme is progressing slowly at the ground level. Under the fifth promise, 'Yuva Vikasam,' students are to receive a 'Vidya Bharosa Card' worth ¹ 5 lakh for college fees, and 'Telangana International Schools' are to be established in every mandal. The 'Vidya Bharosa Card' scheme has not yet fully materialized, and the issue of pending fee reimbursement arrears exceeding ¹ 12,000 crore has become a point of contention. The sixth promise, 'Cheyutha,' involves providing monthly pensions to the elderly, widows, handloom workers, AIDS patients, and others. The monthly pension for persons with disabilities should be increased to ¹ 6,000, and the free medical insurance coverage under 'Rajiv Arogyasri' should be raised to ¹ 10 lakh. The limit for Rajiv Arogyasri has indeed been increased to ¹ 10 lakh. However However, the promise to increase social pensions to ¹ 4,000 and ¹ 6,000 has yet to be implemented.

**Controversy over budget allocation for the 'Six Guarantees'**

The government allocated ¹ 50,713 crore for the implementation of the 'Six Guarantees' in its 2026-27 annual budget. While financial experts estimate that full implementation would require at least ¹ 1 lakh crore annually, the opposition alleges that allocating only ¹ 50,713 crore amounts to deceiving the public. The BRS has strongly criticized the failure to make specific budget allocations for the promised monthly payment of ¹ 2,500. The previous government used to directly provide over ¹ 15,000 crore—at a rate of ¹ 10,000 per acre—under the 'Rythu Bandhu' scheme; in contrast, the Congress government promised ¹ 15,000 per acre but allocated only ¹ 18,000 crore in the budget. The BJP alleges that farmers are being forced to make repeated rounds of banks due to a lack of clarity regarding promised aid for tenant farmers and agricultural laborers, as well as the failure to fully implement the farm loan waiver. Furthermore, although ¹ 27,663 crore has been allocated to the education sector, the budget makes no specific provision to clear fee reimbursement arrears exceeding ¹ 12,000 crore that have accumulated over the past two years. Critics argue that this situation has forced private college managements and students to take to the streets in protest. Opposition parties claim that announcements regarding major projects—such as the Musi River rejuvenation and Metro expansion—have remained mere publicity stunts, with no actual release of funds at the ground level. Meanwhile, the BJP alleges a lack of funds for revenue reforms needed to resolve issues concerning lands listed under Section 22A (the prohibited list). Asserting that key promises—such as the ¹ 2,500 financial aid for women, the ¹ 4,000 pension, and the 'Rythu Bharosa' scheme—have not been fully implemented even after a thousand days, and accusing the Congress of deceiving the public, the Bharat Rashtra Samithi (BRS) has called for state-wide protests starting on 2nd September.

**Controversy over the Section 22A Prohibited List**

The issue of Section 22A (the list of prohibited lands) has sparked an intense political battle between the ruling Congress party and the opposition (BRS and BJP). Property owners are facing difficulties as thousands of acres of private patta lands and housing colonies in districts like Hyderabad, Medchal, Ranga Reddy, and Sangareddy have suddenly been placed on the Section 22A prohibited list. In fact, Section 22A of the Registration Act, 1908, prohibits the sale and purchase of government lands, forest lands, lands belonging to the Endowments and Waqf Boards, and lands allocated by the government. During the previous government's digitization of records and the overhaul of the Dharani portal, technical glitches led to entire survey numbers being classified under the '22-A' category—even in cases where only a portion of the land was government-owned and the rest was private patta land. Consequently, the properties of ordinary citizens—who had held valid titles and lived in homes built on these lands for decades—were suddenly placed on the 'prohibited list' overnight. Due to this confusion, owners are unable to sell their land or homes to meet urgent needs (such as children's education, weddings, or medical expenses) because registration offices refuse to accept the documents. Furthermore, banks are denying housing or mortgage loans because the land is listed under the 22-A category. With hundreds of real estate ventures around Hyderabad caught up in this dispute, both buyers and builders are suffering severe financial losses. Opposition parties have launched a concerted attack on the government, using this public grievance as a weapon. Senior BRS leader T. Harish Rao alleged that the Congress government deliberately included private patta lands in the '22-A' list. He strongly criticized the inclusion of 300 acres of farmers' patta land in Ramdaspalli, Ibrahimpatnam Mandal, in this list. He claimed that this chaos was created to benefit the real estate mafia and to extract commissions from the landowners, and demanded a judicial inquiry by a sitting judge into the matter. He warned that they would not hesitate to lay siege to the Assembly if the issue was not resolved. Malkajgiri MP Etela Rajender and BJP Legislature Party leader Aleti Maheshwar Reddy criticized the Congress leaders for orchestrating a land scam worth lakhs of crores of rupees under the guise of the 22-A classification. They mocked the Revenue Department, calling it a "Collection Section." They alleged that the government is exploiting common people by abusing its power—removing certain lands from the 22-A list overnight while adding other private properties to it. They demanded the release of a 'White Paper' on lands brought under the 22-A category both before and after 2014. The BJP has called for a massive protest (dharna) at Indira Park in Hyderabad on September 5 and 6 regarding this issue. As part of its seven-day protest campaign, the BRS is also set to organize state-wide protests and farmers' meetings on September 3 regarding the '22-A' land classification issue.

**Government's Counter-Attack**

Government sources argue that the current confusion stems from historical errors committed by the previous BRS government during the digitization of records (specifically during the Dharani portal implementation). Revenue Minister Ponguleti Srinivasa Reddy explained that technical glitches during the updating of British-era documents and old Urban Land Ceiling (ULC) records led to some private properties being erroneously included in this restricted list. The government has constituted a special committee to assist those facing difficulties due to their patta lands being classified under this category. The Minister assured that eligible cases would be resolved through a fast-track process. Regarding disputed lands (classified under CS-14 and CS-7), the government has decided to permit 'conditional registrations,' subject to court verdicts. A helpline number (18005994788) has also been launched to address public grievances. However, the government has made it clear that it will not back down under any circumstances when it comes to protecting government lands.

**Uproar Over Fee Reimbursement**


The dispute over fee reimbursement arrears—a matter that impacts the syllabus and the future of students—has sparked a major political controversy between the ruling Congress government and the opposition parties (BRS and BJP). Approximately with outstanding dues exceeding ¹ 12,000 crore, private college managements have taken the path of protest, an issue the opposition has seized upon as a key weapon. BRS Working President KTR and Harish Rao have strongly alleged that the Congress government completely halted the release of fee reimbursement funds after assuming power. They criticize

12 లో




# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక


ఆదివారం 30-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 140 రూ|| 6.00


## క్రీడాకారులకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాకారులు, క్రీడాభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. యువతకు స్ఫూర్తినిచ్చే క్రీడల ప్రాధాన్యాన్ని వివరించారు. నిబద్ధతతో రాణిస్తున్న ప్రతి క్రీడాకారుడిని అభినందిస్తూ, దిగ్గజ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పించారు.
క్రీడలు కేవలం గెలుపు కోసం మాత్రమే కాదని, కలలు కనడం, కష్టపడటం, ఎదురుదెబ్బలను తట్టుకుని ముందుకు సాగడం నేర్పిస్తాయని మోదీ పేర్కొన్నారు. మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యువత ఎక్కువగా క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

## శుద్ధీకరణ'పై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఉత్తరాఖండ్ ఘటనపై రాహుల్ గాంధీ డిమాండ్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న హల్ద్వానీ రాంలీలా మైదానాన్ని గంగాజలంతో 'శుద్ధి' చేసిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అంటరానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఘటనకు బాధ్యులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితులు గౌరవంగా ఎదగడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదనిఆరోపించారు.





## చెరువుల పునరుద్ధరణతోనే జల భద్రత

- చిన్న నీటిపారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి
- రైతు సంక్షేమ కమిషన్ నివేదికపై సీఎం సమీక్ష

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత కీలకమని రైతు సంక్షేమ కమిషన్ పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వానికి పలు కీలక సూచనలతో కూడిన నివేదికను కమిషన్ ముఖ్యమంత్రి వద్ద సమర్పించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.
రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం.భవానీరెడ్డి ముఖ్యమంత్రిని కలిసి కమిషన్ గత రెండేళ్లలో చేపట్టిన కార్యక్రమాలు, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వానికి అందించిన సూచనలను వివరించారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సాగునీటి వనరుల పరిరక్షణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై చర్చించారు.

### ప్రత్యేక చిన్న నీటిపారుదల వ్యవస్థ

నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతిక యూనిట్లతో ప్రత్యేక చిన్న నీటిపారుదల వ్యవస్థను తిరిగి ఏర్పాటు చేయాలని కమిషన్ సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను అనుసంధానం చేస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనివల్ల అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించడంతో పాటు సాగునీటి నిర్వహణ మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడింది.

### చెరువుల కోసం ప్రత్యేక చట్టం


చెరువుల పరిరక్షణకు ప్రత్యేకంగా చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. చెరువుల ఆక్రమణలను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపింది. రాష్ట్రంలోని అన్ని చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) సరిహద్దులను వెంటనే గుర్తించి, ఆక్రమణలను తొలగించి చెరువులను పరిరక్షించాలని స్పష్టం చేసింది.
తెలంగాణలో శతాబ్దాలుగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారంగా ఉన్న చెరువుల పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కమిషన్ పేర్కొంది. చెరువులు బలోపేతమైతే సాగునీటి లభ్యత పెరగడంతో పాటు భూగర్భజలాలు వృద్ధి చెంది, రైతులకు స్థిరమైన వ్యవసాయ ఆదాయానికి మార్గం ఏర్పడుతుందని వివరించింది.

### పంటల మార్పిడిపై సీఎం దృష్టి

రైతుల ఆదాయం పెంచే చర్యల్లో భాగంగా పంటల మార్పిడిని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఉద్యానవన పంటల సాగును మరింత విస్తరించడంతో పాటు రైతులను సంఘటితం చేసి రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీవో) ఏర్పాటు వేగవంతం చేయాలని చెప్పారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల సాగు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు.

### రెండేళ్ల కార్యక్రమాలపై వివరణ

రైతు సంక్షేమ కమిషన్ ఏర్పాటైన నాటి నుంచి గత రెండేళ్లలో చేపట్టిన కార్యక్రమాలు, వివిధ ప్రాంతాల్లో రైతులతో నిర్వహించిన సమావేశాలు, వ్యవసాయ రంగానికి సంబంధించి గుర్తించిన సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం సీఎంకు వివరించింది. రైతుల సంక్షేమం, సాగునీటి వనరుల పరిరక్షణ, వ్యవసాయ స్థిరీకరణ కోసం కమిషన్ చేస్తున్న కృషిని సీఎం అభినందించారు. కమిషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా మరిన్ని నిర్మాణాత్మక సూచనలు అందించాలని సూచించారు.







## దివ్యాంగులకు కాంగ్రెస్ దగా



### –ఒక్కొక్కరికి రూ.66 వేల బకాయి: హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి :
దివ్యాంగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దివ్యాంగులను ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించకపోతే ఇందిరాపార్కు వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'సమర శంఖారావం' సభకు హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పక్ష ఉపనేత సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాసుదేవరెడ్డి, దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

#### రూ.6 వేల పెన్షన్ ఎక్కడ?

కేసీఆర్ హయాంలో దివ్యాంగుల పెన్షన్‌ను రూ.500 నుంచి రూ.4,016కు పెంచామని హరీశ్‌రావు తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆసరా పెన్షన్ల కోసం సుమారు రూ.54 వేల కోట్లు ఖర్చు చేయగా, అందులో దివ్యాంగుల కోసం రూ.10,300 కోట్లు వెచ్చించామని పేర్కొన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.
రాష్ట్రంలో సుమారు 5.11 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని, నెలకు రూ.6 వేల చొప్పున లెక్కిస్తే ఒక్కొక్కరికి రూ.66 వేల మేర ప్రభుత్వం బకాయి పడిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ వంటి హామీలను కూడా అమలు చేయలేదన్నారు.

#### 'కమీషన్లకే ప్రాధాన్యం'

బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించడానికి ప్రభుత్వం వద్ద నిధులున్నాయని, దివ్యాంగుల పెన్షన్లకు మాత్రం డబ్బులు లేవా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ కార్యక్రమాలు, మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ వంటి
కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.
ఈ 33 నెలల కాలంలో రూ.30 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను విక్రయించారని, ప్రభుత్వ ఆస్తులను వ్యక్తిగత ప్రయోజనాలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం కంటే కాంట్రాక్టులు, కమీషన్లపైనే ఆసక్తి ఉందని విమర్శించారు.

#### మూడు కార్యాచరణలు

దివ్యాంగుల హక్కుల కోసం బీఆర్ఎస్ మూడు కీలక కార్యాచరణలను చేపడుతుందని హరీశ్‌రావు ప్రకటించారు. సెప్టెంబరు 7 నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో దివ్యాంగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. త్వరలో తేదీ ఖరారు చేసి ఇందిరాపార్కు వద్ద భారీ మహాధర్నా నిర్వహిస్తామన్నారు.
కేసీఆర్‌తో చర్చించి బీఆర్ఎస్‌లో అధికారికంగా దివ్యాంగుల విభాగాన్ని ఏర్పాటు చేసి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం అండగా ఉంటామని హరీశ్‌రావు తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని, దివ్యాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు

### వడ్డీలకే ఆదాయం ఖర్చు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి



సూర్యాపేట, నేటిధాత్రి:
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించేందుకే రాష్ట్ర ఆదాయంలో భారీ భాగం ఖర్చవుతోందన్నారు. నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాలకు చెందిన సుమారు 3 వేల ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాదిన్నరలో రాష్ట్రంలోని ప్రతి అంగుళం భూమిని సర్వే చేసి అక్రమ పట్టాలను గుర్తిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్‌ను పనిచేసుకోనివ్వాలి

### కేబినెట్ పునర్వ్యవస్థీకరణతో కొత్తదనం: గుత్తా సుఖేందర్‌రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని, ఆయనను స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌లో గ్రూపు విభేదాలను తగ్గించి క్రమశిక్షణ పెంచాలని సూచించారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయినందున మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరిస్తే కొత్తదనం వస్తుందని అభిప్రాయపడ్డారు. నాలుగు పంటలకూ రైతుభరోసా ఇవ్వాలని, 22ఏకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, ఉచిత పథకాలను నిజమైన లబ్ధిదారులకే అందించాలని సూచించారు.

## పల్లెపల్లెకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న పొన్నం

### అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు

హుస్నాబాద్, నేటిధాత్రి:
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న.. పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్కతుర్తి మండలం దండేపల్లి, సూరారం గ్రామాల్లో శనివారం పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పెండింగ్ కాలువ, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను
ఆదేశించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, రహదారులు, డ్రైనేజీ, పంచాయతీ భవనాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత కోసం ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.



సూరారం గ్రామంలో 26 ఇందిరమ్మ ఇళ్లు, 475 పెన్షన్లు, 158 రేషన్ కార్డులు, 665 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపారు. సూరారం మీదుగా హుజూరాబాద్--హనుమకొండ మధ్య ఆర్టీసీ బస్సు నడిపించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు.

## 22ఏ భూములపై బీజేపీ దీక్ష

### సెప్టెంబరు 5, 6 తేదీల్లో కార్యాచరణ



హైదరాబాద్, నేటిధాత్రి:
22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూముల బాధితులకు అండగా బీజేపీ ఆందోళనకు సిద్ధమవుతోంది. సెప్టెంబరు 5, 6 తేదీల్లో దీక్ష చేపట్టే అంశంపై శనివారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు నేతృత్వంలో సమావేశం నిర్వహించనున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనే ఈ భేటీలో దీక్ష కార్యాచరణపై చర్చించనున్నారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్ పోరాటాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఫసల్ బీమా అమలు కోరుతూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.


## 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- ఉదయం 10 గంటలకు శాసనసభ, మండలి భేటీ
- కార్యదర్శి అధికారిక సర్క్యులర్ జారీ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబరు 7వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి శనివారం అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. సెప్టెంబరు 7న ఉదయం 10 గంటల నుంచి ఉభయ సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ శాసనసభ, శాసన మండలి సభ్యులకు సమాచారాన్ని పంపించారు.
తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలను సెప్టెంబరులో నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమావేశాల తేదీ ఖరారు కావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

### గత, ప్రస్తుత పాలనపై చర్చకు సవాల్

గత బీఆర్ఎస్ పదేళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా



చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు.


### కీలక అంశాలపై చర్చ


ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాలు, వివిధ సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబరు 7 నుంచి జరిగే సమావేశాలు కీలకంగా మారనున్నాయి.
















# వెయ్యిరోజుల కాంగ్రెస్ పాలనపై వెల్లువెత్తుతున్న అసంతృప్తి



- ఆరు గ్యారంటీల అమలులో విఫలం
- 22ఏ భూముల వివాదం
- పీకకు చుట్టుకున్న ఫీజు రీయింబర్స్ మెంట్
- నిరుద్యోగ భృతిపై చేతులెత్తేసిన ప్రభుత్వం
- కౌలు రైతుల గుర్తింపులో సాంకేతిక ఇబ్బందులు
- భరోసా ఇవ్వని రైతు భరోసా
- సెప్టెంబర్ 2నుంచి వారం పాటు నిరసనలకు బీఆర్ ఎస్ పిలుపు
- ఆందోళన బాటలో బీజేపీ
- ప్రభావం చూపని ప్రభుత్వ ఎదురుదాడులు
- ప్రభుత్వ బలహీనతను సొమ్ము చేసుకుంటున్న బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి



## ఫీజు రీయింబర్స్ మెంట్‌పై దుమారం

సిలబస్, విద్యార్థుల భవిష్యత్తును శాసించే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వివాదం ప్రస్తు తం అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ప్రతిపక్షాల (బీఆర్ఎస్, బీజేపీ) మధ్య తీవ్ర రాజకీయదుమారానికి దారితీసింది. దాదాపు రూ. 12,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు నిరసన బాట పట్టాయి, దీనిని విపక్షాలు ప్రధాన అస్త్రంగా మార్చుకున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలనుపూర్తిగా నిలిపివేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రావు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.బకాయిలు రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీనివల్ల ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు ఎంపికైన వేలాది మంది పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంట్ బిల్లులు కట్టలేక మూసివే సే పరిస్థితికి వచ్చాయని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన 'యువ వికాసం' కింద ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డ్ ఇస్తామన్న హామీ ఎటు పో యిందని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. తమ 7 రోజుల నిరసనల్లో భాగంగా సెప్టెంబర్ 5న వి ద్యార్థి విభాగాలతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల జేఏసీ ఇప్పటికే పలు మార్లు నిరసనలు తెలిపింది.గత ప్రభుత్వ కాలం నాటి బకాయిలతో కలిపి మొత్తం భారం తమ పై పడిందని, ప్రభుత్వం తక్షణమే కనీసం టోకెన్ నిధులు విడుదల చేయకపోతే విద్యాసంస్థల బంద్ లేదా క్లాసుల బహిష్కరణకు వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు.



## కాంగ్రెస్ కౌంటర్

ప్రస్తుత విద్యాశాఖ మంత్రి మరియు ప్రభుత్వ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ సంక్షోభానికి గత కేసీఆర్ ప్రభుత్వమే కారణమని మండిపడుతున్నారు. గత ప్రభుత్వం దా దాపు రూ. 7,000 కోట్ల బకాయిలను పెండింగ్‌లో పెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని కాం గ్రెస్ వాదిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే కొన్ని వందల కోట్ల రూపాయలను విడతల వారీగా క్లియర్ చేస్తున్నామని చెప్తోంది. నూతన బడ్జెట్‌లో విద్యా రం గానికి రూ. 27,663 కోట్లు కేటాయించామని, బకాయిలన్నింటినీ ఒక క్రమపద్ధతిలో చెల్లిస్తామని, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం హామీ ఇస్తోంది.

## 'రైతు భరోసా'స నిబంధనలు

తెలంగాణ సమాజంలో అత్యంత కీలకమైన ఓటు బ్యాంకు "రైతాంగం". అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 'రైతు భరోసా' అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ప్ర భుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటుతున్నా, క్షేత్రస్థాయిలో ఈ పథకం పూర్తిస్థాయిమార్గదర్శకాలు లేక, నిధుల



సర్దుబాటు కాక తీవ్రమైన ఉత్కంఠకు మరియు రాజకీయ రచ్చకు దారితీస్తోంది.ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రతి ఏటా ఎకరానికి రూ. 15,000 (సీజన్ కు రూ. 7,500) ఇస్తామని భారీ ప్రచారం చేసింది. కానీ క్షేత్రస్థాయి ఉత్తర్వులలో ప్రభుత్వం పాత 'రైతు బంధు' తరహాలోనే ఏడాదికి రూ. 12,000 (సీజన్‌కు రూ. 6,000 చొప్పున) మాత్రమేపంపిణీ చేస్తుండటంతో, కాంగ్రెస్ మాట తప్పిందని భారత్ రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) మరి యు బీజేపీ రైతు విభాగం తీవ్రంగా మండిపడుతున్నాయి.గత ప్రభుత్వ హయాంలో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, సాగు చేయని సాగరం లేని భూములకు కూడా పెట్టుబడి సాయం వెళ్ళిందనే ఆరోపణలు ఉండేవి. దీనిని అరికట్టడానికి ప్రస్తుత ప్రభుత్వం కొన్ని కఠినమైన నిబంధనలు పెట్టింది. 'భు భారతి' (ధరణి) పోర్టల్ మరియు అడ్వాన్స్‌డ్ రోవర్స్ సాంకేతికతతో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో నిజంగా సాగులో ఉన్న భూములను మాత్రమే గుర్తిస్తున్నారు. దీనివల్ల గత సీజన్లతో పోలిస్తే దాదాపు 5 లక్షల ఎకరాల విస్తీర్ణానికి కోత పడింది.కేవలం చిన్న, సన్నకారు రైతులకు (1 నుండి 5 ఎకరాల లోపు) ప్రాధాన్యత ఇస్తూ విడతల వారీగా నిధులు విడుదల చేస్తుండటంతో, పెద్ద భూయజమానులకు నిధుల అందుబాటు ఆలస్యమవుతోంది. రైతు భరోసా పథకం కింద కేవలం పట్టాదార్లకే కాకుండా.. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కౌలు రైతులను గుర్తించడానికి నిర్దిష్టమైన చట్టపరమైన నిబంధనలు లేదా లోన్ ఎలిజిబిలిటీ కార్డ్స్ (ఎల్ఈసీ) జారీ ప్రక్రియ గందరగోళంగా మారింది. భూయజమానులు తమ భూములపై హక్కులు పోతాయనే భయంతో కౌలు పత్రాలపై సంతకాలు చేయడం లేదు. దీనివల్ల అసలైన కౌలు రైతులకు నేటికీ ఈ సా యం అందడం లేదనే విమర్శ గట్టిగా ఉంది. రూ. 2 లక్షల రుణమాఫీ ప్రక్రియను ప్రభుత్వం ఒకవైపు ప్రశంసనీయంగా చేపట్టినా.. రేషన్ కార్డ్ లింకేజ్, ఒకే కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువమందికి రుణాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీనివల్ల బ్యాంకులు రైతులకు కొత్తగా క్రాప్ లోన్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి, ఫలితంగా రైతులు మళ్లీ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది.




## నిలిచిపోయిన జాబ్ క్యాలండర్

అధికారంలోకి వస్తే ప్రతి ఏటా నిర్ణీత తేదీలతో కూడిన 'జాబ్ క్యాలెండర్' విడుదల చేస్తామని, వంద రోజుల్లోనే ఖాళీలన్నీ భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ, ప్రభుత్వం ఏర్పడి వె య్యి రోజులు గడుస్తున్నా.. జాబ్ క్యాలెండర్ ఆచరణ రూపం దాల్చకపోవడం నిరుద్యోగుల్లో తీవ్రఅసంతఅప్తిని రగిలిస్తోంది.ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఏటా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉ ద్యోగ ఖాళీల క్యాలెండర్ విడుదల చేసి, అదే ఏడాది డిసెంబర్ నాటికి ని యామకాలు పూర్తి చేయాలి. ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో ఒక సాధారణ నివేదికను సభ ముందు ఉంచినప్పటికీ, ఏ ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? ఏ తేదీన నోటిఫికేషన్ వస్తుంది?పరీక్ష ఎప్పుడు జరుగుతుంది? అనే ఖచ్చితమైన టైమ్‌లైన్‌తో కూడిన పూర్తిస్థాయి క్యాలెండర్‌ను నేటికీ విడుదల చేయలేదు. వివిధ శాఖల్లో ఖాళీల గుర్తింపు పూర్తయినప్పటికీ, కొత్త నియామకాల వల్ల ప్రభుత్వంపై పడే అదనపు జీతాల భారాన్ని భరించడానికి బడ్జెట్‌లో తగినంత సర్దుబా టు లేకపోవడమే ఈ జాప్యానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. గత టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి, కొత్త చైర్మన్, సభ్యులతో టీజీపీఎస్సీ ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. అయితే, పరీక్షల నిర్వహణలో సాంకేతిక లోపాలు ఇంకా వీడలేదు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 వంటి ప్రతిష్టాత్మక పరీక్షల తేదీలు పదే పదే వాయిదా పడటం నిరుద్యోగుల సహనాన్ని పరీక్షిస్తోంది.సుదీర్ఘ కాలంగా కోచింగ్ సెంటర్లలో ఉంటూ, రూమ్ అద్దెలు భరించలేక, ఆర్థి కంగా చితికిపోతున్న అభ్యర్థులకు ఈ వాయిదాల పర్వం పెద్ద శాపంగా మారింది. కాంగ్రెస్ తన 'యూత్ డిక్లరేషన్' లో ఉద్యోగం వచ్చే వరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 4,000 ల నిరుద్యోగ భఅతి ఇస్తామని ప్రకటించింది. 2026-27 వార్షిక బడ్జెట్‌లో నిరుద్యోగ భఅతికి సంబంధించి ఎలాంటి నిధుల కేటాయింపులు చేయకపోవడాన్ని విపక్షాలు గట్టిగా ఎండగడుతున్నాయి. ఈ పథకం అసలు లబ్ధిదారుల అర్హతలపై ప్రభుత్వం కనీసం ఒక కమిటీని కూడా వేయకపోవడం గ మనార్హం.

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల గొంతు నొక్కుతోందని, లక్ష ఉద్యోగాల భర్తీ ఎటు పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన 7 రోజుల నిరసనల్లో భాగంగా సెప్టెంబర్ 5న నిరుద్యోగులు, విద్యార్థి విభాగాలతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్నారు. నిరుద్యోగ భఅతి మరియు జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఇప్పటికే పలుమార్లు ధర్నాలు జరిగాయి. రాబోయే రోజుల్లో దీనిపై ఉమ్మడి పోరాటానికి సిద్ధమవుతున్నారు.



## ప్రభుత్వ వివరణ

ఈ విమర్శలపై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇస్తోంది. గత పాలకుల హయాంలో జరిగిన పేపర్ లీకేజీల వల్ల వ్యవస్థ మొత్తం భ్రష్టుపట్టిందని, దానిని గాడిన పెట్టడానికి సమయం పడుతుందని చెప్తోంది. ఇప్పటికే కొన్ని వేల ఉపాధ్యాయ (డీఎస్సీ) పోస్టులు, పోలీస్ కొలువుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశామని; ఎలాంటి లీకేజీలు లేని సురక్షితమైన వ్యవస్థను నిర్మించిన తర్వాతే మిగిలిన నోటిఫికేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థించుకుంటున్నారు.



## ఉద్యోగుల అసంతఅప్తి, పెండింగ్ బిల్లులు

రాష్ట్ర పరిపాలనలో కీలక భూమిక పోషించే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రస్తుతం తీవ్ర అసహనంతో ఉన్నారు. తమ దీర్ఘకాలిక డిమాండ్లు, ఆర్థికపరమైన ప్రయోజనాలు నెలల తరబడి పెండింగ్‌లో పడిపోవడంతో ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ తీరుపై అసంతఅప్తిని వెళ్లగక్కుతున్నాయి. ఈ సమస్యను అస్త్రంగా చేసుకుని విపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతున్నా యి. ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రెండో వేతన సవరణ కమిషన్ (2వ పీఆర్ సీ) నివేదిక అమలు మరియు తాత్కాలిక భఅతి (ఐఆర్) మంజూరు ప్రక్రియ నత్తనడకన సాగు తోంది.ఎన్నికల సమయంలో ఉద్యోగుల వేతన సవరణను త్వరితగతిన పూర్తి చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ నేటికీ పీఆర్‌సీ నివేదిక పూర్తిస్థాయి అమలుకు నోచుకోకపోవడం, ఐఆర్ ప్రకటనపై స్పష్టత లేకపోవడంతో ఉద్యోగ వర్గాల్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది. ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన కరువు భత్యం (డీఏ) బకాయిలు కాలక్రమేణా పేరుకుపోతున్నాయి. ఒకటి కంటే ఎక్కువ డీఏలు పెండింగ్‌లో ఉండటం వల్ల తమ నెలవారీ జీతాల్లో రావాల్సిన వ్యత్యాసం రావడం లేదని, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆర్థిక సాయం అందడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ లోన్లు, సరెండర్ లీ వ్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన రూ. వేలాది కోట్ల క్లెయిమ్ బిల్లులు ట్రెజరీలలో నెలలతరబడి పెండింగ్‌లో ఉన్నాయి. అత్యవసర వైద్య ఖర్చులు, పిల్లల పెళ్లిళ్లు, చదువుల కోసం దాచుకున్న సొమ్మును కూడా డ్రా చేసుకోలేకపోతున్నామని ఉద్యోగులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులందరికీ జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొన్ని జిల్లాల్లో, కొన్ని ప్రభుత్వ శాఖల్లో (ముఖ్యంగా మున్సిపల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు) ఇప్పటికీ నెల మధ్యలో లేదా జాప్యంతో జీతాలు అందుతున్నాయ నే విమర్శలు వినిపిస్తున్నాయి.

## విపక్షాల విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రావు ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లకు బహిరంగ మద్దతు ప్రకటించారు. తమ 7 రోజుల నిరసనల ముగింపు అనంతరం.. సెప్టెంబర్ 10న వివిధ ఉద్యోగ సంఘాలు చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీఆర్ఎస్ పూర్తి సంఘీభావం ప్రకటించింది. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులతో కలిసి తాము కూడా సచివాలయ ముట్టడికి వెనుకాడబోమని బీజేపీ హెచ్చరిస్తోంది.

## ప్రభుత్వ సమర్థన

ఈ విమర్శలపై కాంగ్రెస్ ప్రభుత్వం తన ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచడం వల్లే ఈ ఆర్థిక సంక్షోభం తలెత్తిందని, అయినప్పటికీ తాము ఉద్యోగుల ప్రయోజనాలను విస్మరించడం లేదని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. బడ్జెట్‌లో హోం శాఖ మరియు పంచాయతీ రాజ్ వంటి శాఖల ద్వారా ఉద్యోగుల సంక్షేమానికి నిధులు కేటాయించామని, విడతల వారీగా పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోంది.

రాజకీయ కోణంలో చూస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల ఆర్థిక లోటును, అప్పులను సాకుగా చూపుతూ కాలయాపన చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తుండగా, తాము ఇప్పటికే రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం వంటి కీలకమైన అడుగులు వేశామని పాలకపక్షం సమర్థించుకుంటోంది. ఏదేమైనా, ఈ వెయ్యి రోజుల మైలురాయి వద్ద ప్రజల్లో నెలకొన్న అసంతఅప్తిని క్యాష్ చేసుకునేందుకు విపక్షాలు శ్రమిస్తుండటంతో, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ తన పరిపాలనా దక్షతను మరింత నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలి.

▶▶పిడి రాజయ్య జెడ్ పి హెచ్ ఎస్ మొగుళ్లపల్లిలో హాకీ.

▶▶మాజీ క్రికెడికి ఘన నివాళి...



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం. రాజు అధ్యక్షతన, ఫిజికల్ డైరెక్టర్ జి. రాజయ్య అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పిడి రాజయ్య మాట్లాడుతూ.. భారతదేశం క్రీడలకు పుట్టినిల్లు అని, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్రికెట్, హాకీ అంటే భారతీయులకు ఎంతో ఇష్టమని అన్నారు. క్రికెట్ అనగానే సచిన్ టెండూల్కర్, పరుగు పందెం అనగానే పి.టి. ఉష గుర్తుకు వచ్చినట్టు, హాకీ అనగానే మేజర్ ధ్యాన్ చంద్ గుర్తుకు వస్తారని తెలిపారు. ధ్యాన్ చంద్ 1905 ఆగస్టు 29న ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ (ప్రయాగ్ రాజ్) లో రాజ్ పుత్ కుటుంబంలో జన్మించారని, తండ్రి సమేశ్వర్ సింగ్ బ్రిటిష్ సైన్యంలో పనిచేయడం వల్ల 17 ఏళ్ల వయసులోనే సైన్యంలో చేరారని వివరించారు. పగలు విధులు నిర్వహిస్తూ రాత్రి చంద్రుని వెలుగులో సాధన చేయడం వల్ల ధ్యాన్ సింగ్ కాస్తా ధ్యాన్ చంద్ గా పేరు వచ్చిందని తెలిపారు. 1926 నుండి 1948 వరకు భారత్ తరఫున 185 మ్యాచ్ లు ఆడి 400 గోల్స్ చేయడం ఆయన ప్రత్యేకత అని, 1928, 1932, 1936 ఒలింపిక్స్ లో భారత్ కు వరుసగా మూడు బంగారు పతకాలు సాధించిపెట్టిన ఘనత ఆయనదేనని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1956లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందని, అందుకే ఆయన జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, ధైర్యం, ఆత్మవిశ్వాసం, న్యాయమైన పోటీ, క్రీడా స్ఫూర్తి వంటివి పెంపొందుతాయని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులందరితో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. కుమారస్వామి, కె. ప్రవీణ్, పి. లలిత, విజయభాస్కర్, అలెందర్ ఎండి. మజహర్, ఎన్.సి.సి విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పరకాలలో ధరల దందా..

▶▶టీకి దుకాణానికో ధర.. సినిమా థియేటర్లలో తినుబండారాలకూ భారీ రేట్లు...

▶▶ఎంఆర్పీ కంటే అధికంగా నీరు,కూల్‌డ్రింక్స్ విక్రయం..

▶▶ఎక్కడ చూసినా అదనపు వసూళ్లు...




**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలో టీకొట్టునుంచి సినిమా థియేటర్లలో విక్రయించే కూల్‌డ్రింక్స్, తినుబండారాల వరకు ధరల విషయంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముద్రించిన గరిష్ట చిల్లర ధర(ఎంఆర్పీ)కంటే అధికంగా ప్యాకేజ్డ్ వాటర్,కూల్‌డ్రింక్స్ విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు ఉండగా టీకి ఒక్కో దుకాణంలో ఒక్కో ధర వసూలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు సినిమా థియేటర్లలోనూ కూల్‌డ్రింక్స్,వాటర్ బాటిళ్లు,స్నాక్స్ తదితరాలకు బయట మార్కెట్‌తో పోలిస్తే అధిక ధరలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

▶▶ఎంఆర్పీ కంటే 2 నుంచి 5రూపాయలు అదనం పట్టణంలోని కొన్ని విక్రయ కేంద్రాల్లో అర లీటర్ వాటర్ బాటిల్‌పై ఎంఆర్పీ రూ.8గా ఉన్నప్పటికీ రూ.10 వరకు వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. లీటర్ బాటిల్‌పై ఎంఆర్పీ రూ.18గా ఉంటే రూ.20 నుంచి రూ.25 వరకు తీసుకుంటున్నట్లు సమాచారం. ఎంఆర్పీ కంటే ఎందుకు ఎక్కువ తీసుకుంటున్నారని ప్రశ్నిస్తే బాటిల్‌ను చల్లగా ఉంచేందుకు అయ్యే ఖర్చుపేరుతో కూలింగ్ చార్జీలు వసూలు చేస్తున్నట్లు కొందరు విక్రేతలు చెబుతున్నారని పేర్కొంటున్నారు. ముద్రించిన ధరకు అదనంగా ప్రత్యేక పేరుతో డబ్బులు తీసుకోవడంపై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

▶▶టీకి దుకాణానికో రేటు... పరకాల పట్టణంలోని పలు టీ స్టాళ్లలోనూ ధరల్లో వ్యత్యాసం వినియోగదారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కొన్ని చోట్ల ఒక కప్పు టీకి 12రూకొన్ని చోట్ల 15ఇంకొన్ని ప్రాంతాల్లో 20రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. మరి గురకుల ధరలు పెరగడంతో టీ ధరలు పెంచాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నప్పటికీ వినియోగదారులకు ధరను ముందుగానే స్పష్టంగా తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు.




▶▶సినిమా థియేటర్లలోనూ అధిక ధరలే?...

సినిమా థియేటర్లలో కూల్‌డ్రింక్స్,వాటర్ బాటిళ్లు,పాప్‌కార్న్,చిప్స్,ఇతర తినుబండారాల ధరలపైనా ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బయట మార్కెట్‌లో లభించే ధరలతో పోలిస్తే థియేటర్లలో కొన్ని వస్తువులకు అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా కూల్‌డ్రింక్స్,వాటర్ బాటిళ్లపై ముద్రించిన ఎంఆర్పీ కంటే అదనంగా డబ్బులు తీసుకుంటున్నారా కూలింగ్ చార్జీలు లేదా ఇతర పేర్లతో అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారా అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని వినియోగదారులు కోరుతున్నారు. అలాగే థియేటర్లలో విక్రయించే కొన్ని తినుబండారాలపై తయారీదారు వివరాలు,ప్యాకింగ్ సమాచారం,ఎంఆర్పీ తదితర వివరాలు స్పష్టంగా కనిపించడం లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వివరాలు లేని లేదా స్థానిక లేబులింగ్ లేని ఆహార పదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఫిర్యాదులపైనా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

▶▶తప్పనిసరి కొనుగోళ్లను ఆసరాగా చేసుకుని దందా... బస్టాండ్,ప్రధాన రహదారులు,రద్దీ ప్రాంతాలతో పాటు సినిమా థియేటర్లలో దాహం,ఆకలి తీర్చుకునేందుకు నీరు,కూల్‌డ్రింక్స్,స్నాక్స్ కొనుగోలు చేయడం తప్పనిసరి అవుతున్న పరిస్థితిని కొందరు విక్రేతలు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కుటుంబంతో సినిమాకు వచ్చే ప్రేక్షకులు పిల్లల కోసం తప్పనిసరిగా కూల్‌డ్రింక్స్,స్నాక్స్ కొనుగోలు చేయాల్సి వస్తుండటంతో ధరలు అధికంగా ఉన్నప్పటికీ కొనక తప్పడం లేదని పలువురు వాపోతున్నారు.

▶▶అధికారుల తనిఖీలకు ప్రజల డిమాండ్... పరకాల పట్టణంలోని హోటళ్లు,టీ స్టాళ్లు,దుకాణాలు,సినిమా థియేటర్లు,బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు. ప్యాకేజ్డ్ వాటర్,కూల్‌డ్రింక్స్ పై ముద్రించిన ఎంఆర్పీ,వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్న మొత్తాన్ని పరిశీలించడంతో పాటు కూలింగ్ చార్జీల పేరుతో అదనపు వసూళ్లు జరుగుతున్నాయా అనే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు. సినిమా థియేటర్లలో విక్రయించే తినుబండారాలపై తయారీదారు వివరాలు,ప్యాకింగ్ సమాచారం,ఎంఆర్పీ తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయా ధరలు వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శిస్తున్నారా అనే అంశాలపై కూడా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ధరల విషయంలో పారదర్శకత పాటించేలా అధికారులు చర్యలు తీసుకుని,ఎంఆర్పీకి విరుద్ధంగా జరుగుతున్నాయనే ఆరోపణలపై విచారణ చేపట్టి వినియోగదారులపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించాలని పరకాల పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కార్మికుల పొట్టకొట్టి పాలన సాగిస్తారా?

▶▶మున్సిపల్ ఎన్ఎంఆర్‌ల వేతనాల్లో కోతలు ఆపాలి.. పర్మినెంట్ చేయాలి....

▶▶ఎంసిపిఐ(యూ) రాష్ట్ర నాయకుడు కొత్తకొండ రాజమౌళి....



**నర్సంపేట, నేటిధాత్రి:** మున్సిపల్ కార్మికుల వేతనాల్లో కోత విధిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఎంసిపిఐ(యూ) రాష్ట్ర నాయకుడు కొత్తకొండ రాజమౌళి విమర్శించారు. కార్మికుల కష్టాన్ని గుర్తించకుండా వారి వేతనాలను తగ్గించడం సరికాదని, వెంటనే కోతల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నర్సంపేటలో శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కార్మికులకు నెలకు కనీసం రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 2021 జూన్ 11న జీఓ నంబర్ 68 ద్వారా వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకుందని, దాని ప్రకారం మున్సిపల్ కార్మికులకు రూ.15,600, స్కిల్డ్ కార్మికులకు రూ.19,500, హైస్కిల్డ్ కార్మికులకు రూ.22,750 చెల్లించాల్సి ఉందన్నారు. అయితే 2026 జూలై 12న జీఓ నంబర్ 1181 ద్వారా అమలులో ఉన్న వేతనాలను తగ్గించేలా నిర్ణయం తీసుకోవడం కార్మికులపై దాడి చేయడమేనని మండిపడ్డారు. వేతనాలు తగ్గించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు ఇండిపెండెన్స్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, వృద్ధాప్య పింఛన్లు తదితర సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో అనారోగ్యానికి గురైన లేదా 60 ఏళ్లు దాటిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి మానవతా దృక్పథంతో ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాల కోసం రూ.30 వేల సాయం అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో భాగంగా రూ.25 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

**కార్మికుల హక్కులను హరిస్తే చూస్తూ ఊరుకోం..** కార్మికుల హక్కులను హరించే చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తే భవిష్యత్తులో కార్మిక ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని రాజమౌళి హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# చేయూత పెన్షన్లకు దరఖాస్తులకు 31 వరకు గడువు

▶▶అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీఓ శ్రీపతి బాపురావు...



**జైపూర్, నేటిధాత్రి:** చేయూత సామాజిక భద్రత పెన్షన్లకు అర్హులైన వారు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జైపూర్ మండల ఎంపీడీఓ శ్రీపతి బాపురావు సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు మండలంలోని అర్హులైన ప్రజలకు ఈ అవకాశం కల్పించినట్లు తెలిపారు. నిర్ణీత గడువు ముగిసిన అనంతరం దరఖాస్తులకు అవకాశం ఉండకపోవచ్చని, అర్హత ఉన్న వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏడు రకాల పెన్షన్లకు అవకాశం చేయూత సామాజిక భద్రత పెన్షన్లలో భాగంగా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, రక్త సంబంధిత వ్యాధిగ్రస్తులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీఓ తెలిపారు. అర్హత కలిగిన వారు అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన వారు నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాల ద్వారా అర్హులకు ఆర్థిక భరోసా అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం

▶▶జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ జె.జీవన్ కుమార్ తెలిపారు. పోలీసు అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. రాజీపడదగిన క్రిమినల్, మోటార్ వాహన కేసులు మరియే ఇతర కేసులైన జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయని, పోలీసు అధికారులు తమవంతుగా కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడిషనల్ ఎస్.పి. ఏ.నరేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి బి.కిరణ్, సి.ఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచులు

▶▶సర్పంచ్ గాజా హేమలత అశోక్, కైలాపూర్ గ్రామ సర్పంచ్ కోదారి ఓదెలు..

▶▶గ్రామీణాభివృద్ధి పేదల సంక్షేమం లక్ష్యం ఎమ్మెల్యే జీఎస్సార్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** శనివారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో చిట్యాల మండలంలోని బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన రామచంద్రాపూర్ సర్పంచ్ గాజా హేమలత అశోక్, కైలాపూర్ గ్రామ సర్పంచ్ కోదారి ఓదెలు తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలకు ఆకర్షితులైన వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ముఖ్య నాయకులు, సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి,రైతు సంక్షేమం, మహిళల సాధికారత, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు తమ గ్రామాల అభివృద్ధికి మరింత సేవ చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ తరఫున స్వాగతం పలుకుతూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వనం భాస్కర్‌కు డీసీసీ అధ్యక్షుడు అయూబ్ అండ

▶▶ఎల్ఓసీ ద్వారా ఉచిత వైద్యం కోసం ప్రత్యేక చొరవ,నిమ్స్ లో పరామర్శ....



**వరంగల్ తూర్పు, నేటిధాత్రి:** వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ వెంటనే స్పందించి, మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వనం భాస్కర్‌కు ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ఉచితంగా వైద్యం అందేలా అవసరమైన చర్యలు చేపట్టి, సంబంధిత అధికారులతో సమన్వయం చేశారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచి, వైద్యానికి సంబంధించిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ.. వనం భాస్కర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వరంగల్ తూర్పు జర్నలిస్టులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని ఆయన పేర్కొన్నారు. తన ఎదుగుదలలో జర్నలిస్టులు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. జర్నలిస్టులు తనకు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా, ఇకపై కూడా ఏ జర్నలిస్టుకు ఆపద వచ్చినా తన వంతుగా అండగా నిలిచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. వనం భాస్కర్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఆయనకు అవసరమైన సహాయం అందించేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వాలు చెలగాటమాడొద్దు

▶▶ఫీజు బకాయి--బీజేపీ లడాయిలో డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి...



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వాలు చెలగాటమాడొద్దు అని హెచ్చరించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు మేరకు, బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రగొల్ల భరత్ వీర్ ఆధ్వర్యంలో చేపడుతున్న "ఫీజు బకాయి--బీజేపీ లడాయి" పోరాటానికి విద్యార్థులు,తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫీజు బకాయిలు పేరుకుపోయి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించడం లేదని విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కీలక ఆధారమని తెలిపారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి తెస్తున్నాయని, దీంతో అనేక మంది విద్యార్థులు చదువును కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి.. కానీ విద్యార్థుల కష్టాలు మాత్రం మారడం లేదు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే నిర్లక్ష్యాన్ని కొనసాగించడం ఎందుకు? అని రాణా ప్రతాప్ రెడ్డి ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ చేస్తున్న పోరాటం న్యాయం జరిగే వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థులు, తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా, రాష్ట్ర నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట స్టేడియంలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత హాకీ దిగ్గజం, ఒలింపిక్ పతక విజేత మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీడల ప్రాధాన్యత, విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం, శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పరికి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి యాట రవికుమార్ ముదిరాజ్, కోశాధికారి భవాని చంద్, ఉపాధ్యక్షులు జరుగుపండ్ల వెంకటరత్నం, వజ్ర రాజేష్, ఈక కృష్ణ, సహాయ కార్యదర్శి ఉరుసుల శేఖర్, ఒరుగంటి మహేష్, కార్యవర్గ సభ్యులు తోలేం సూర్యం, పుల్లూరి సుమన్, కార్తీక్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా జంజిరాల పున్నమి వేడుక




▶▶జంజిరాలు ధరించి హోమం వేడుకల్లో పద్మశాలీలు....

▶▶ప్రధాన రహదారి వెంట మగ్గంతో రథయాత్ర..

**కమలాపూర్/హనుమకొండ, నేటిధాత్రి:** పద్మశాలీ కులస్తులకు అత్యంత విశేషమైన జంజిరాల పున్నమి వేడుకలను హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో పద్మశాలి కులస్తులు శుక్రవారం రాఖీ పండుగ సందర్భంగా కన్నుల పండువగా నిర్వహించారు. స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జంజిరాల పున్నమి వేడుకలను పురస్కరించుకొని మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి యజ్ఞోపవీతం, గాయత్రి మంత్రం, జంజిర ధారణ చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పద్మశాలీలు ప్రధాన రహదారి వెంట మగ్గం తో రథయాత్ర కొనసాగించారు. రథయాత్రకు పెద్ద ఎత్తున హాజరైన పద్మశాలీలు నినాదాలతో హోరెత్తించగా భారీ బైక్ ర్యాలీ ఎంతగానో ఆకట్టుకుంది. బాణ సంచా పేలుళ్లు, డిజె సౌండ్స్ తో ముందుకు సాగిన రథయాత్ర బస్టాండ్ కూడలి వరకు కొనసాగింది. ధూమ్ ధామా సాగిన రథయాత్రలో పద్మశాలి కులస్తులు డ్యాన్సులు చేసి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పద్మశాలీల సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక జంజిరాల పున్నమి వేడుక అని మండలాధ్యక్షులు బొప్పు శివశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్పు శివశంకర్, ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్, పట్టణ అధ్యక్షులు బైరి దశరథం, ప్రధాన కార్యదర్శి పులికంటి రాకేష్, యూత్ కమిటీ అధ్యక్షులు ఆడెపు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మార్గం చైతన్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బైరీ జనార్దన్, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి వెల్ది రాఘవులు, పద్మశాలి సంఘ నాయకులు మెండు రమేష్, చేరాల రోహిత్, తుమ్మ శోభన్ బాబు, రాజేష్, చందగాని సాంబయ్య, చేనమల్ల శ్రీకాంత్, కసుకుంట్ల అంజనేయులు, నాసని రాజు, భారీ సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# 5వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని 5వ వార్డులో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రి నుండి కెనరా బ్యాంక్ వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ గొడుగు రజిత నాగరాజు ప్రారంభించారు. ముందుగా ముగ్గు పోసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో వార్డు ప్రజలకు రవాణాపరంగా ఇబ్బందులు తొలగి మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారించేదెలా!



▶▶పెరుగుతున్న కోతుల బెడద..జనం అవస్థలు...

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. మండల కేంద్రంలోని అన్ని వాడలో అధిక సంఖ్య లో కోతులు సంచరిస్తూ, ఇంటి తలుపులు తెరిచి ఉంటే చాలు లోనికి ప్రవే శించి నిత్యవసర సరుకులు పప్పులు, కూరగాయలు తీసుకు వెళ్లడమే కాకుండా పిల్లలు వృద్ధులపై దాడులకు పాల్పడుతు న్నాయి కోతుల సంఖ్య పెరగడంతో ప్రజలు భయాందోళనకు పాల్పడుతు న్నారు. ఎన్నికల్లో వాగ్దా నాలు చేసి మరిచారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పద్దారు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి లేకుండా రాజకీయ నాయ కులు పలువురు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు నివాసం ఉంటున్న ఇంటి మధ్య ఇంటి పైన గుంపులు గుంపులుగా కోతులు సంచరిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నాయి గ్రామపం చాయతి అధికారులు ఇప్పటికైనా స్పందించి పోతుల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ విద్యాసంస్థల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ హరిహరన్ మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శాంతి, ఐక్యత, క్రీడా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచే క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పి. రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఏడాది ఆగస్టు 29న దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తామని, ఈ రోజు భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జరుపుకుంటామని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీకి విశేష సేవలందించి దేశానికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు. ఆయన ప్రతిభ, క్రీడా స్ఫూర్తి నేటి తరం క్రీడాకారులకు ఆదర్శమని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ఏవో సురేష్, ఉపాధ్యాయులు ఎం.డి. రియాజుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వినోద్, గోపి, సతీష్, పార్వతి, సునీత, భాగ్యలక్ష్మి, లక్ష్మణ్, ఓదేలు, రాజకుమార్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**పరకాల, నేటిధాత్రి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు విభాగం,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లయ్య మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం, మాధుర్యాన్ని వివరించారు.వ్యావహారిక భాష అభివృద్ధికి గిడుగు రామమూర్తి పంతులు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. మాతృభాషను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని సూచించారు.తెలుగు విభాగాధిపతి రేలా ఈశ్వరయ్య మాట్లాడుతూ మాతృభాష ద్వారానే సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఇతర భాషలను నేర్చుకున్నా మాతృభాషను మరవకూడదని,యువత సాహిత్యంపై మక్కువ పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలికాల అశోక్, డాక్టర్ జి.రామకృష్ణ, డాక్టర్ డి.సంజయ్‌కుమార్, అన్నం శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, భీమ్‌రావు,మహేందర్‌రావు, ఆడెపు రమేష్, ఎం.సమ్మయ్య,కె.జగదీశ్వర్, టి.కల్పన, జి.పావని, ఎస్.రాజశ్రీ, జి.స్వప్న,సతీష్ తదితర అధ్యాపకులు,పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## AIYF జిల్లా కమిటీలో ఆళ్లపల్లి మండలానికి సముచిత స్థానం:

**CPI మండల కమిటీ హర్షం...**



**ఆళ్లపల్లి, నేటిధాత్రి:** ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (AIYF) జిల్లా నూతన కమిటీలో ఆళ్లపల్లి మండలానికి సముచిత ప్రాతినిధ్యం లభించింది. మండల కేంద్రానికి చెందిన యువ నాయకులు ఎల్లబోయిన నవీన్, మహమ్మద్ నదీమ్, మహమ్మద్ ఆమీర్ హస్సేన్‌లు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ నియామకాల పట్ల సిపిఐ మండల నాయకత్వంతో పాటు స్థానిక ప్రజలు, యువత హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఆళ్లపల్లి గడ్డ ప్రజా ఉద్యమాలకు పురిటిగడ్డ అని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర నాయకుడిగా ఎస్.కె. సాబీర్ పాషా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రేసు ఎల్లయ్య పార్టీ ఎదుగుదలకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. ఆ ఉద్యమ వారసత్వాన్ని కొనసాగిస్తూ నేడు ముగ్గురు స్థానిక యువకులకు జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించడం శుభపరిణామమని పేర్కొన్నారు. మండల యువతకు ఈ గుర్తింపునిచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకత్వాలకు మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కమిటీకి నూతనంగా ఎన్నికైన ఎల్లబోయిన నవీన్, మహమ్మద్ నదీమ్, మహమ్మద్ ఆమీర్ హస్సేన్ మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. నిరుద్యోగం, విద్యా రంగ సమస్యలతో పాటు యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని, నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు.

## మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలపై విమర్శలు చేస్తే సహించేది లేదు



**బీఆర్ఎస్ కార్యకర్త ఉపేందర్.. నీ స్థాయి తెలుసుకుని మాట్లాడు: కాంగ్రెస్ అగ్రహం...**

**కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక...**

**కోదాడ, నేటిధాత్రి:** రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై బీఆర్ఎస్ నాయకుడు మాదాని ఉపేందర్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కోదాడలో 32వ వార్డ్ కౌన్సిలర్ పాశం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉపేందర్ తన స్థాయికి తగనట్లుగా మాట్లాడాలని నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి ల వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడటం సరికాదన్నారు. ఇకనైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడే పద్ధతి మార్చుకోవాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నామని విషయాన్ని గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఈదుల కృష్ణయ్య, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, గుండెల సూర్యనారాయణ, మొదెం సైదిబాబు, కోట హరీష్, దీదేళ్ల హనుమంతరావు, యలగందుల శ్రీను, చింతలపాటి సతీష్, స్థానిక కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాథగా మిగిలిన అక్షితకు అండగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు.

**పదో తరగతి వరకు చదువు ఖర్చులు భరిస్తానని హామీ...**




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన విజ్జిగిరి సతీష్, రజిత దంపతులు మృతి చెందడంతో వారి కుమార్తె అక్షిత తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలింది. ప్రస్తుతం స్థానిక ఆల్ఫోన్సా పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న అక్షితకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు అండగా నిలిచారు.అక్షితను పదో తరగతి వరకు చదివించే బాధ్యతను తాను తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా పాఠశాలకు వెళ్లి అక్షిత చదువుకు సంబంధించిన ఫీజుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఫీజులో భాగంగా ఒక నెల ఫీజును సైతం చెల్లించినట్లు తెలిపారు.తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన చిన్నారికి విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయం చేయాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓదెలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య,నందిపేట సదానందం, రాచర్ల సరేష్, మేరుగు సత్యనారాయణ, గొట్టే కుమార్, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డు వెడల్పు తగ్గించాలని ఎమ్మెల్యే, సర్పంచ్‌లకు వినతి



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోని పరకాల ములుగు ప్రధాన రహదారితోపాటుహా కోట గుళ్ళకు వెళ్లే రహదారి రోడ్డు వెడల్పు తగ్గించాలని శనివారం రహదారి వెంట ఉన్న షాపు యజమానులు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లకు వినతి పత్రం అందజేశారు.గతంలో ఇచ్చిన మాట ప్రకారం పరకాల, ములుగు రహదారి 100 ఫీట్ల నుండి 80 ఫీట్లకు తగ్గించాలని అదేవిధంగాకోట గుళ్ళకు వెళ్లే రహదారి వెడల్పు 52 ఫీట్ల నుండి 40 ఫీట్లకు తగ్గించాలని వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ ఎవరికి ఇబ్బంది లేకుండా రోడ్డు వెడల్పు పనులు చేపడతామని అన్నారు అందరూ ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని తమ అభిప్రాయాలను తెలుపాలని ఈ సందర్భంగా వారన్నారు.

## చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎడ్లపల్లి సతీష్.



చిట్యాల, **నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా వై. సతీష్ (ఎడ్లపల్లి సతీష్)శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ సతీష్ మాట్లాడుతూ: శాంతిభద్రతల పరిరక్షణ: సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం: జూదం, అక్రమ మద్యం, గంజాయి, ఇసుక అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ప్రజల సమస్యల పరిష్కారం: ఠాణాకు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

## సవాళ్లను స్వీకరించి.. ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**విద్యార్థులు సరైన మార్గంలో పయనించాలి.. సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు దోహదం**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా స్వీకరించి,సరైన మార్గంలో పయనిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం హాజీపూర్ మండలం గుడిపేటలోని కేంద్రీయ విద్యాలయంలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.

**600 మందికి పైగా విద్యార్థులు....** గతంతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం 600 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.వివిధ సామాజిక, ఆర్థిక,సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చదువుకోవడం,పరస్పరం నేర్చుకోవడం వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని అన్నారు.

**క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం....** విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రీడలు,సంగీతం,నృత్యం, చిత్రలేఖనం,సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు కల్పించాలని సూచించారు.తద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలతో పాటు సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.పాఠశాల జీవితం భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను సిద్ధం చేసే వేదికగా నిలవాలని అన్నారు.

**చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు..** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల్లో చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అభినందనీయమన్నారు. ఐదు, ఆరు సంవత్సరాల వయసు నుంచే పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావనలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్రీయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా విద్యార్థులకు బహుభాషా, బహుసాంస్కృతిక, బహుప్రాంతీయ వాతావరణాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. కుల, మత, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయక వాతావరణం అందించడం జరుగుతుందన్నారు.

**దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి...** విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకూడదని ఎమ్మెల్యే అన్నారు.క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబంతో పాటు గ్రామం, మండలం,నియోజకవర్గం,జిల్లా, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను మంచి విద్యాసంస్థల్లో చదివిస్తున్నారని, విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ విశిష్టతను చాటిన తహసీల్దార్ జాలి సునీత



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో అత్యంత విశిష్టమైనదని, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని మొగుళ్లపల్లి తహసీల్దార్ జాలి సునీత అన్నారు.రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల సారయ్య తహసీల్దార్ కు రాఖీ కట్టారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ, రాఖీ అంటే కేవలం దారం కాదు, అది ఒక రక్షా బంధనం, జీవితాంతం అండగా ఉంటాననే భరోసా అని అన్నారు. ఇలాంటి పండుగలు కుటుంబంలో ఆప్యాయతలను, నైతిక విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పండుగను కుటుంబంతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**బీజేపీ ఆధ్వర్యంలో 'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి' కార్యక్రమం...**

**బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి...**

**సిరిసిల్ల, నేటిధాత్రి:** రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న రేవంత్ సర్కారు వైఖరిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో 'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి' కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరసన తెలిపారు.బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిల కారణంగా విద్యార్థులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.జిల్లా ఇన్‌చార్జి గంగిడి మోహన్‌రెడ్డి, బీజేవైఎం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. యువత, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండి, ఫీజు బకాయిల విడుదల కోసం బీజేపీ చేపట్టిన పోరాటానికి యువజన విభాగం తరపున మద్దతు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్, లింగంపల్లి శంకర్, కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రం రెడ్డి, కొనరావుపేట మండల అధ్యక్షుడు మీరాల్కర్ బాలాజీ, ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతికుమార్, తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు, ఓబీసీ మోర్చా నాయకుడు రేగుల సంతోష్‌బాబు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు యాదగిరి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మలోత్ సాయికిరణ్ నాయక్, కిసాన్ మోర్చా నాయకుడు జలపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి కర్నె హరీష, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల నిర్వహణకు పోలీస్ హెచ్చరిక.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్లో శనివారం నాడు గత సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా ఊరేగింపులో డీజే లు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించారు ,పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కల్పించారు. కావున ఈ సంవత్సరం ఎలాంటి గొడవలు జరగకుండా వారిని పోలీస్ స్టేషన్ కు పిలిచి హెచ్చరించి వీ=ూ ముందు ఒకొక్కరికి లక్ష రూపాయలకు బైండ్ ఓవర్ చేయడం జరిగింది...ఈ సందర్భంగా బోనాల ఊరేగింపుల నిర్వాహకులకు పోలీసువారి హెచ్చరిక..ఊరేగింపులలో డీజేలు ఉపయోగించినట్లయితే అట్టి డీజే లు సీజ్ చేయబడును అదేవిధంగా నిర్వాహకులపై కేసులు నమోదు చేయబడును.నిర్వాహకులు అందరూ మీ మీ ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో రాత్రి 8 గంటల లోపు పూర్తి చేసుకోవాలి.. ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన అట్టి ఘటనలకు నిర్వాహకులదే పూర్తి బాధ్యత...నిబంధాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును. ఎస్సై కురుమూర్తి తెలిపారు.

## పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమాలు




**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని పులిగిల్ల పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ క్రీడా కార్యక్రమాలు, వ్యాయామాలు,క్రీడా విన్యాసాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా క్రీడల ప్రాధాన్యత, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సమయపాలన, జట్టుగా పనిచేయడం వంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు.అదేవిధంగా పాఠశాలలో ఎఫ్ ఎల్ఎన్ తెలంగాణ కార్యక్రమంపై అవగాహన కల్పించే ప్రత్యేక సెల్ఫీ స్టాండ్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సెల్ఫీ స్టాండ్ వద్ద ఫోటోలు దిగుతూ కార్యక్రమం యొక్క ముఖ్య సందేశాన్ని ప్రచారం చేశారు.ఈ కార్యక్రమాల సందర్భంగా జిల్లాస్థాయి అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పాఠశాలను సందర్శించి, పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలు,ఇతర విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించి,వారి ప్రతిభ,అభ్యసన స్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు.జాతీయ క్రీడా దినోత్సవం భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న నిర్వహిస్తామని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్,ఉపాధ్యాయులు ఉమా పద్మ కవిత ప్రదీప్ రాజేష్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.క్రీడా కార్యక్రమాలు,ఎఫ్ ఎల్ ఎన్ సెల్ఫీ స్టాండ్,విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన కార్యక్రమాలు పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణాన్ని కల్పించాయి.

## క్రీడలతో విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం



**ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర 45వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్-2026(బాయ్స్, గర్ల్స్) పోటీలు...**

**ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి..**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి....**

**పాటన్‌చేరు, నేటిధాత్రి:**

విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తిపెంపొందించుకోవడంతో పాటు దినచర్యలో క్రీడలు భాగం కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వాణి విద్యానికేతన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర 45వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026 (బాలురు, బాలికలు) పోటీలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక



ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి పెంచుకుని ప్రతిభను మెరుగుపరుచుకుంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోక్రీడా ప్రతిభనుప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన తెలిపారు. పటాన్చెరును వేదికగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలను నిర్వహిస్తూ.. క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నిరుపేద క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. పోటీల్లో పాల్గొంటున్న అన్ని జిల్లాల క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, క్రీడాస్ఫూర్తితో ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, బాబ్జీ, ఐలేష్, క్రీడా సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల్లో ఓబీసీలను కూడా లెక్కించాలి



హైదరాబాద్,సిరిసిల్ల, నేటిధాత్రి: త్వరలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణనలో ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలను కూడా లెక్కించాలని ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. శనివారం టీపీసీసీ కార్యాలయం గాంధీభవన్‌లో ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రొఫెసర్ కంచె ఐలయ్య ముఖ్య అతిథులుగా హాజరై ఓబీసీ కులగణన ఆవశ్యకతను వివరించారు. త్వరలో చేపట్టనున్న జనాభా లెక్కల ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీల వివరాలతో పాటు ఓబీసీల వివరాలను కూడా నమోదు చేయాలని హనుమంతరావు కోరారు. ఓబీసీల జనాభా లెక్కలు తేలినప్పుడే దేశవ్యాప్తంగా ఆ వర్గాలకు న్యాయం చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఓబీసీలను లెక్కించకుండా జనగణన ప్రక్రియ చేపడితే దానిని బహిష్కరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓబీసీ గణాంకాల ప్రక్రియపై సమాజంలోని అన్ని వర్గాలకు అవగాహన కల్పించేందుకు త్వరలో తెలంగాణలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ అంశంలో అన్ని వర్గాలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్‌తో పాటు ఇతర జిల్లాల డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

# కుందారంలో అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



జైపూర్, నేటిధాత్రి: జైపూర్ మండలం కుందారం గ్రామ పంచాయతీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జలసిరి పనుల్లో భాగంగా చేపడుతున్న ఫార్మ్ పాండ్ పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పనుల పురోగతిపై సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పంచాయతీ రికార్డుల పరిశీలనఅనంతరం గ్రామ పంచాయతీకి సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సర్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ తో పాటు ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. సర్ ఓటర్ లిస్ట్ లో పేర్లు నమోదు కాని వారు సంబంధిత బీఎల్వోల ను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలిగ్రామ పంచాయతీ సెక్రటరీకి పలు సూచనలు,ఆదేశాలు జారీ చేసిన అదనపు కలెక్టర్. ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపతి బాపూరావు, సర్పంచ్ కుక్కల వినోద్,ఏపీవో బాలయ్య,పంచాయతీ సెక్రెటరీ ఎం.విష్ణువర్ధన్,టీఏ సంతోష్,ఎఫ్ఏ రజిని తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ ఓదెల శివకుమార్ తండ్రి మృతికి నాగుర్ల వెంకటేశ్వర్లు సంతాపం



పరకాల, నేటిధాత్రి: పరకాల పట్టణ రిపోర్టర్ ఓదెల శివకుమార్ తండ్రి ఓదెల భిక్షపతి ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శనివారం వారి నివాసానికి వెళ్లి భిక్షపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదెల భిక్షపతి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు,బీఆర్ఎస్ నర్సక్కపల్లి గ్రామ సర్పంచ్ కోడెపాక ముత్యాలు,ఐలయ్య,పులి సతీష్,భాస్కర్,రాకేష్,ప్రభు,వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

పరకాల, నేటిధాత్రి: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో,యువ నేతాజీ ఫౌండేషన్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఆగస్టు 30న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు శాంతినగర్ రైల్వే గేట్ సమీపంలోని వాసవి భవన్‌లో శిబిరం జరుగుతుంది. 18,60 ఏళ్ల మధ్య,50 కిలోలకు పైగా బరువున్న ఆరోగ్యవంతులు రక్తదానం చేయాలని నిర్వాహకులు కోరారు. రక్తదానం చేయదలచిన వారు కన్న రాజు9490115105,కొత్తకొండ అరుణ్ కుమార్9666109108,యాద రవికుమార్9849806848,బొట్లు కమలాకర్9951751796,గజ్జల సుమన్9494804438,అలువల వృద్ధి7993997791,ఉప్పరపల్లి రాజ్ కుమార్9032714136,మునిగాల రాంప్రసాద్9959966257,ఎస్.కె.ముస్తాఫా8639865411,ఊరటి రవికుమార్9885795510 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# పరశురాంపల్లిలో రైతులకు సమగ్ర వ్యవసాయ

▶▶ గణపురం మండల వ్యవసాయ అధికారి దేశ బోయిన ఐలయ్య ఏఈఓ...



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం పరశురాంపల్లి గ్రామం లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) జాతీయ సుస్థిర సుగంధ ద్రవ్యాల బోర్డు ఎన్ఎస్ ఎస్ బి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం భూపాలపల్లి టి ఆర్ వి కె ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఇసుకతో కలిపి చల్లుకోవాలని సూచించారు. అలాగే పత్తి పంటలో రసం పీల్చే పురుగులైన పచ్చదోమ, తెల్లదోమ నివారణకు ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిల్లీలీటర్లను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని వివరించారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రంశాస్త్రవేత్త మదన్ మోహన్ రెడ్డి మిరప రైతులకు ఈ సమయం లో మిరప ఇతర పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది .జాతీయ సుస్థిర సుగంధ ద్రవ్యాల బోర్డు ఎన్ఎస్ఎస్ బి వారు మాట్లాడుతూ మిరప పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ఐలయ్య, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మదన్ మోహన్ రెడ్డి ఎన్.ఎస్.బి ఉపేందర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి అమూల్య , గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య సిఆర్పి కట్కూరి స్వప్న , రజిత పరశురాంపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు

# మోడల్ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత తప్పనిసరి

▶▶ నర్సంపేట,నెక్కొండ మోడల్ హౌస్‌ల నిర్మాణ పనులను పరిశీలన...

▶▶ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద...

▶▶ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి...



నర్సంపేట, నేటిధాత్రి: మోడల్ హౌస్‌ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. శనివారం నర్సంపేట, నెక్కొండ మండలాల్లో ఆమె పర్యటించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న మోడల్ హౌస్‌ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. నిర్మాణంలో ఉపయోగించే సామగ్రి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మోడల్ హౌస్‌ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత గడువులో నిర్మాణాలను పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రతి దశలో పనుల నాణ్యతను పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న గృహ వసతి పథకం ప్రయోజనం పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యటనలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ను పరామర్శించిన నాగుర్ల



నడికూడ, నేటిధాత్రి: మండలంలోని నర్సక్కపల్లి గ్రామ ఉపసర్పంచ్ వర్ణం శ్రీధర్‌రెడ్డి తండ్రి వర్ణం సాంబారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు నర్సక్కపల్లిలోని సాంబారెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సాంబారెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడెపాక ఐలయ్య,నాయకులు వరికెల కిషన్‌రావు,నాగూర్ల ధర్మారావు,సురావ్ శివరావు,సతీష్,వీరేశం, ప్రభు,రాకేష్,భాస్కర్,వార్డు సభ్యులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం



▶▶ ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక...

▶▶ ఉచితంగా రవాణా, భోజన, వసతి సౌకర్యాలు...

ఆళ్ళపల్లి, నేటిధాత్రి: మండల పరిధిలోని అనంతోగు గ్రామ పంచాయతీలో శనివారం పాల్వంచ ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో అనంతోగు, తిర్లాపురం, జిన్నెలగూడెం గ్రామాల ప్రజలకు వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించింది. శిబిరానికి వచ్చిన పలువురు గ్రామస్థులు, వృద్ధులకు పరీక్షలు చేసి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. ప్రాథమిక పరీక్షల అనంతరం కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) సమస్యతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమైన వారిని వైద్యులు ఎంపిక చేశారు. ఎంపికైన వారిని మంగళవారం పాల్వంచలోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. అక్కడ వారికి తుది పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయడంతో పాటు, ఆసుపత్రిలో ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి అన్ని సౌకర్యాలు కల

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం




రామడుగు, నేటిధాత్రి: లయన్స్ క్లబ్ గోపాలరావుపేట వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాలరావుపేటలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రీడాకారులు రేణికుంట అభిషేక్ వాలీబాల్, పల్లపు దివ్యశ్రీ వాలీబాల్, పీడీ దొడ్డ వీరపాల్ రెడ్డిని సన్మానించడం జరిగింది. అదేవిధంగా తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు ఉపాధ్యాయులు గుజ్జుం జలపతి రెడ్డి, కుర్ర రవిని సన్మానిచడం జరిగింది. ఈసందర్భంగా లయన్స్ క్లబ్ మైక్రో కేబినెట్ మెంబర్స్ గోలి మధుసూదన్ రెడ్డి, కర్ర శ్యాం సుందర్ రెడ్డిలు మాట్లాడుతూ క్రీడలు జాతీయ సమైక్యత, భావ సమైక్యత పెంపొందుతాయాని, శరీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపందుతుందని సూచించారు. ఎన్ని భాషలు వచ్చిన మాతృభాషను మరువద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పీడీ వీపాల్ రెడ్డి, తిరుపతి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గొడుగు అంజి యాదవ్, సెక్రెటరీ పాకాల మోహన్, కోశాధికారి మూల అనంత రెడ్డి, మైక్రో కేబినెట్ మెంబర్స్ గోలి మధుసూదన్ రెడ్డి, కర్ర శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్స్ ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఆరోగ్యం




బాలానగర్, నేటిధాత్రి: మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మై భారత్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా యువజన అధికారి కోట నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకుని ప్రతిరోజూ ఏదో ఒక క్రీడలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సౌమ్య, పీఈటీ శోభారాణి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ



కొత్తగూడ, నేటిధాత్రి: కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో మంత్రి సీతక్క సహకారం తో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ తెలిపారు. శనివారం రోజు గాంధీనగర్ గ్రామంలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి కొబ్బరికాయ కొట్టి అట్టహాసంగా ప్రారంభోత్సవం (భూమిపూజ) చేశారు.?ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. వర్షాకాలంలో గ్రామస్థులు, వాహనదారులు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల సహకారం అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని, పనుల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. రాబోయే రోజుల్లో పంచాయతీ పరిధిలోని ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు మరియు విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,శేఖర్,గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన లక్ష్మి నారాయణ, భద్రయ్య,వార్డు సభ్యులు,నక్క మమత, గ్రామ పెద్దలు మల్లెల బాబు,పంచాయతీ కార్యదర్శి, గ్రామ నాయకులు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కూచన రవీందర్ ఏకగ్రీవం



▶▶ ప్రధాన కార్యదర్శిగా పెండెం భాస్కర్.. కోశాధికారిగా గాజుల రాము...

▶▶ సెప్టెంబరు 2న నూతన కమిటీ ప్రమాణస్వీకారం...

నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడిగా కూచన రవీందర్, ప్రధాన కార్యదర్శిగా పెండెం భాస్కర్, కోశాధికారిగా గాజుల రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం సెప్టెంబరు 2న బుధవారం నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి వడ్నాల నరేందర్ ప్రకటించారు. పట్టణ పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అధ్యక్ష పదవికి మొత్తం 22 మంది నామినేషన్లు దాఖలు చేశారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు 21 మంది అభ్యర్థులు స్వచ్ఛందంగా నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో కూచన రవీందర్ ఒక్కరే బరిలో నిలిచారు. దీంతో ఆయన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. సంఘంలో నూతన మార్పు, అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు. నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం పట్ల పద్మశాలి కులబాంధవులు హర్షం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షుడు, కమిటీ సభ్యులకు పూర్వపు కమిటీ సభ్యులు, కులబాంధవులు అభినందనలు తెలిపారు.

▶▶ సెప్టెంబరు 2న ప్రమాణస్వీకారం.. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కూచన రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, కోశాధికారి గాజుల రాముతో పాటు కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని సెప్టెంబరు 2న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి నర్సంపేట పట్టణంతో పాటు మార్కండేయ కాలనీ, సర్వాపురం ప్రాంతాలకు చెందిన కులబాంధవులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కన్వీనర్ బాల్నే సర్వేషం, సహాయ ఎన్నికల అధికారి వెంగళ వేణుగోపాల్,




పూర్వపు అధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్, కూచన శ్రీనివాస్, గడ్డం రాజేందర్, పెండెం శివానంద్, గాజుల సాంబయ్యతో పాటు పలువురు పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# 125 రోజులు కూలీలకు పనులు కల్పించే విధంగా ప్రణాళికలు చేయాలి



నడిగూడెం, నేటిధాత్రి: వి.బి.జి రాంజి పథకం ద్వారా ఉపాధి కూలీలకు 125 రోజులు పని దినాలను కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్. కోరారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు వి బీ జి రామ్ జి పథకంపై మొదటి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని కల్పించుటకు అధికారులు ముందస్తుగా పనులు గుర్తించాలని సూచించారు. ఈ ఏడాది నుండి ఉపాధి కూలీలు 125 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాలు పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనీషా ప్రదీఫ్, కాసాని మాధవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్ టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఉపాధి కూలీలు గుండు వెంకన్న,షేక్ జలీల్,దున్న అలివేలమ్మ,గుండు శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా





పరకాల, నేటిధాత్రి: మండలంలోని నాగారం,వెంకటాపూర్ గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన చిట్టిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, చిట్టిరెడ్డి మల్లారెడ్డి,కుక్కల నర్సయ్య, గుజ్జ నారాయణరావు కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి,కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసుతో దిగొచ్చిన సింగరేణి యాజమాన్యం

▶▶ ఎఐటియుసి ఒత్తిడితో కార్మికుల పలు కీలక డిమాండ్లకు అంగీకారం...

▶▶ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య...



శ్రీరాంపూర్, నేటిధాత్రి: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎఐటియుసి ఇచ్చిన సమ్మె నోటీసు, ఆర్ఎల్‌సీ సమక్షంలో జరిగిన చర్చలు, నిరంతర పోరాటాల ఫలితంగా సింగరేణి యాజమాన్యం పలు కీలక డిమాండ్లపై అంగీకారం తెలిపిందని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం ఈ విజయాలను కార్మికులకు వివరించేందుకు శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి-3 గని వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ..

జూన్ 8న ఇచ్చిన సమ్మె నోటీసుపై యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిగినప్పటికీ, సమస్యల పరిష్కారం కోసం ఎఐటియుసి ఒత్తిడి కొనసాగించిందన్నారు. దాని ఫలితంగా కార్మికులకు ప్రయోజనం చేకూర్చే పలు అంశాలపై అగ్రిమెంట్లు జరిగాయని తెలిపారు. ప్రధానంగా పెర్క్‌పై విధించే ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించడం, సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం, ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహణ, 2025--26 వాస్తవ లాభాల ప్రకటన, ట్రాన్స్‌ఫర్లలో మూడేళ్ల నిబంధనలో మార్పులు, అర్హులైన మైనింగ్ స్టాఫ్‌కు ఓవర్‌మెన్ ప్రమోషన్లు వంటి అంశాలపై అంగీకారాలు సాధించినట్లు వెల్లడించారు. అలాగే హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో మార్పులు, సింగరేణి విద్యాసంస్థల్లో సిబిఎస్సిఇ సిలబస్ అమలు, కాంట్రాక్ట్ కార్మికులకు ఇఎస్ఐ వైద్య సదుపాయం, పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగ కేసుల పరిష్కారం, ఖాళీ పోస్టుల భర్తీ తదితర అంశాలపై కూడా యాజమాన్యం సానుకూలంగా స్పందించిందన్నారు. కార్మికుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన సొంత ఇంటి పథకం అమలుపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకునేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. అలాగే గనుల్లో సేఫ్టీ మెటీరియల్‌ను సకాలంలో అందించడం, అర్హతలకు అనుగుణంగా మైనింగ్ స్టాఫ్‌కు ఉద్యోగాలు కల్పించడం వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎఐటూ పోరాటం కొనసాగిస్తుందని, కుదిరిన అగ్రిమెంట్ల అమలును కూడా నిశితంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త బొగ్గు గనులు సాధించడం, సంస్థపై రాజకీయ జోక్యాన్ని తగ్గించడం వంటి అంశాలపై ప్రభుత్వం, యాజమాన్యం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, వంగరి రాజేశ్వరరావు, బాలకృష్ణ, అఫ్రోజ్ ఖాన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఐఎఫ్టీయూ జిల్లా సదస్సును జయప్రదం చేయండి




▶▶గుండాలలో విస్తృత ప్రచారం...

**గుండాల, నేటిధాత్రి:** సంఘటిత, అసంఘటితరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్టియు జిల్లా సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ, బిటిసి,హమాలి, కేజీబీవీ,మిషన్ భగీరథ తదితర కార్మికుల వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 26వేల రూపాయలు వేతనం ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు మెరుగుపరచాలని, హమాలి,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆశ,అంగన్వాడీ,మిడ్ డే మీల్స్,మిషన్ భగీరథ వర్కర్లకు కనీస వేతనాలు,చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని రంగాల్లో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఫ్రీ బస్సు వల్ల నష్టపోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం నెలకు 10వేల రూపాయల జీవనభృతి కల్పించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో జరిగే సదస్సుకు ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ రైతు స్వరాజ్య వేదిక అధ్యక్షులు కన్నెగంటి రవి తదితరులు హాజరై ప్రసంగిస్తారని అన్నారు.కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్టీయూ ఏరియా కమిటీ నాయకులు గడ్డం నాగేష్,బానోతు చంధ్యా,చేబోతు రవి, మెంతిని నాగేష్,చింత నర్సన్న,సట్టు ధన్ రాజ్,ఆవుల సదానందం, మాచర్ల రాకేష్, కోంద్రు శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయ భూమి పూజ కోసం నేతల కు ఆహ్వానం

▶▶పెద్దమ్మ తల్లి ఆలయ భూమి పూజ కోసం పలువురి నేతల ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్...





**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలోముదిరాజ్ ల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి భూమి పూజ కోసం శాసన మండలి వైస్ చైర్మన్ ఎం ఎల్ సి బండా ప్రకాష్ ముదిరాజ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి మెపా వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తగాట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మేపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర ప్రసాద్ ముదిరాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, ములుగు జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర వెంకన్న ముదిరాజ్, మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరటి రాజు ముదిరాజ్ పలువురి నేతలను భూమి పూజ కోసం ఆహ్వానించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.. ఈ కార్యక్రమం లో కమిటీ ఉపాధ్యక్షులు సాదు కరుణాకర్ సహాయ కార్యదర్శి ఆకుల రాజకుమార్ మాజీ ఉపసర్పంచ్ బీజేవైఎం మంద మహేష్ ఊరడి రాజయ్య కమిటీ సభ్యులు ఆకుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు




**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ ) గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎడ్ల పల్లి సతీష్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగాలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మొగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ నాయకులు తక్కలపల్లి రాజు తదితర నాయకులు పాల్గొని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

# జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలి


▶▶జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య....



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వం చేపట్టిన జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం కుందారం గ్రామ పంచాయతీలో జలసిరి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పంట కుంట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ నీటిమట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంట కుంట పనులలో పాటించాల్సిన జాగ్రత్తలు, పనుల పురోగతి అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులతో పాటు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన వ్యక్తులు సంబంధిత స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎ.పి.ఓ., పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, టి.ఎ., క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీబిని జయించాలంటే పోషకాహారం ముఖ్యం

▶▶డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్...



**చర్ల, నేటిధాత్రి:** సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వాస్తవ్యులు కే నరసింహారావు డాక్టర్ శ్రీధర్ స్నేహితుడు తిమ్మిరి గూడెం గ్రామానికి చెందిన టీబీ వ్యాధిగ్రస్తుని దత్తత తీసుకొని ఆరు నెలల వరకు న్యూట్రిషన్ కిట్టు ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు అందులో భాగంగా ఈరోజు డాక్టర్ శ్రీధర్ మొదటి న్యూట్రిషన్ కిట్టు ఇవ్వడం జరిగింది టీబీ తో బాధపడుతున్న వ్యక్తి సహజంగా చాలా బలహీనంగా ఉండి బరువు తగ్గిపోతుంటారు వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉండడం వలన ఇచ్చిన మందులు వేసుకోవడం వలన పేషంటు పోషకాహార లోపం ఉండడం వలన మందులు వేసుకోవడానికి ఆశక్తి చూపరు అటువంటి పరిస్థితుల్లో పేషెంట్ కు ఈ న్యూట్రిషన్ కిట్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు ఈ న్యూట్రిషన్ కిట్టులో 5 కేజీల బియ్యము 1కేజీ మంచి నూనె 1కేజీ కందిపప్పు 1కేజీ పల్లీలు రెండు పల్లి చిక్కిలు 1కేజీ గోధుమపిండి 1కేజీ బెల్లము 30 గుడ్లు తో కూడిన కిట్టు ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు డిపిఎంఓ పాయం శ్రీనివాసరావు హెచ్ఈఓ బాబురావు హెచ్ వికె తిరుపతమ్మ ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ హెల్త్ అసిస్టెంట్స్ మేల్ అండ్ ఫిమేల్స్ ఆశాలు పాల్గొన్నారు

# సహాయక చర్యలపై సందిగ్ధత

**డెస్క్, నేటిధాత్రి:** ఎట్టకేలకు విదేశీ నిపుణల రాకకు నేపాల్ అంగీకారం ఖాట్మండ్, జలప్రళయ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సహకరిస్తామంటూ పలు దేశాలు ముందుకురాగా.. నేపాల్ ఆ అభ్యర్థనలను తొలుత తిరస్కరించింది. ఇప్పుడు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. విదేశీ సహాయక బృందాలను దేశంలోకి అనుమతించేందుకు అంగీకరించింది. తమ బృందాలు సహాయక చర్యలు నిర్వహించగలవని, విదేశీ బృందాలను అనుమతించబోమని ఇటీవల నేపాల్ వెల్లడించింది. అయితే గల్లంతయిన వారిలో పలు దేశాల ప్రజలు ఉన్నారు. దాంతో సహాయక చర్యల్లో భాగం అవుతామని ఆయా దేశాల నుంచి వచ్చిన దౌత్యపరమైన ఒత్తిడి కారణంగా చివరకు నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చింది. సొరంగాల్లో రక్షణ చర్యలు చేపట్టగల సిబ్బంది, డీఎనఏ టెస్టింగ్, ఫోరెన్సిక్ పరీక్షలు చేయగల అంతర్జాతీయ బృందాలనే అనుమతించాలని భావిస్తోంది. నిర్దిష్ట విభాగాల్లో.. పరిమిత సంఖ్యలోనే రెస్క్యూటీమ్స్‌కు అనుమతి తెలపనున్నట్లు ప్రభుత్వ అధికారి ఒకరు విడియాకు వెల్లడించారు. పొరుగుదేశం నేపాల్‌కు భారత్ నుంచి అత్యవసర సహాయం అందుతోంది. తాజాగా 10 టన్నుల సామగ్రితో మరో విమానం ఆ దేశంలో ల్యాండ్ అయింది. అలాగే 11 మంది బృందం కూడా వెళ్లింది. వారిలో వైద్యులు, సొరంగాల వద్ద సహాయక చర్యలు నిర్వహించగల సిబ్బంది, ఇతరులు ఉన్నారు. ఇక నేపాల్ వరదల్లో చిక్కుకున్న 84 మంది భారతీయుల్ని కాపాడారు. వారిలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన 21 మంది భారత్‌కు చేరుకున్నారు. 320 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదని భారత ప్రభుత్వం వెల్లడించింది. ఇక ఈ విలయంలో మృతుల సంఖ్య 616కి చేరింది. 2400 మందికిపైగా గల్లంతయ్యారని నేపాల్ పోలీసులు వెల్లడించారు.

# ప్రజా సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



▶▶జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రజా ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లక్షెట్టిపేట మండల కేంద్రం నుండి అత్యవసర వైద్య సేవల నిమిత్తం వెంటిలేటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సామాజిక ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, వైద్య సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్ ఏర్పాటు కొరకు కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం రామచందర్ రావు వాహనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన చర్యలతో మంచిర్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను నిమిత్తం అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆసుపత్రి వైద్యులు, ప్రతిమ ఆసుపత్రి ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

▶▶రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...



**మంచిర్యాల, నేటిధాత్రి:** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్,హౌహౌఅభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 70 వేల 967 నోటీసుల జనరేట్ చేయబడి 32 వేల 183 నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. 394 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలో ఎస్ఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో చేపట్టిన సురక్ష కా తిరంగా ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో ప్రజలకు ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి,డబ్ల్యు డాట్ సైబర్ కామ్ డాట్ ఇన్ లో లాగిన్ అవ్వాలని సూచించారు.ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



▶▶ఘనంగా నిర్వహించిన గవర్నమెంట్ డిగ్రీ కళాశాల...

**కేసముద్రం, నేటిధాత్రి:** గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కేసముద్రంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు చంద్ర ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. హెచ్. మైసయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి సేవలను స్మరించుకుంటూ, తెలుగు భాష ప్రాధాన్యం, మాతృభాష పరిరక్షణ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ, తెలుగు భాష గొప్ప సాహిత్య సంపదను కలిగి ఉందని, విద్యార్థులు మాతృభాషపై గౌరవం, అభిమానం పెంపొందించుకోవాలని సూచించారు. తెలుగు విభాగాధిపతి సోమ ప్రవీణ్ మాట్లాడుతూ, తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, ఆధునిక కాలంలోనూ తెలుగును సజీవంగా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ సి. హెచ్. మైసయ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ దైనందిన జీవితంలో తెలుగును విస్తృతంగా ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు కవితలు, వ్యాసాలు, ప్రసంగాలు తదితర కార్యక్రమాల్లో పాల్గొని తెలుగు భాషా వైభవాన్ని చాటారు. కార్యక్రమంలో అధ్యాపకులు గడిదెల రాజు, డా. జి. రమేష్ బాబు, ఎస్. రవి, బి. మంజుల, షేక్ సలీం, జి. ప్రసాద్, డా. డి. శంకర్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు

▶▶చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం: ఎస్ఈ వెల్లడి...

▶▶ఉచిత విద్యుత్ కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు...



**కేసముద్రం, నేటిధాత్రి:** చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ దర్శన్ కుమార్ తెలిపారు. సర్కిల్ పరిధిలోని మొత్తం 927 అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు వెల్లడించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, ఆటలు, అభ్యసన కార్యక్రమాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో దోహదపడుతుందని ఎస్ఈ తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు అందుబాటులోకి రావడంతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలు సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. దీంతో చిన్నారులు వేడి, ఉక్కపోత వంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యా, అభ్యసన కార్యక్రమాల్లో పాల్గొనగలుగుతున్నారని తెలిపారు. అలాగే, అంగన్వాడి కార్యకర్తలు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఉపయోగపడుతుందని చెప్పారు. చిన్నారులకు పోషకాహారం తయారీ, తాగునీటి సదుపాయం, పరిశుభ్రత, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత అనుగుణంగా సర్కిల్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడాన్ని సామాజిక బాధ్యతగా భావిస్తోందని ఎస్ఈ తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రం విద్యుత్ వెలుగులతో కళకళలాడేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

# ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలి

▶▶అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటాం...

▶▶పెరుగుతున్న జనాభా కు అనుకూలంగా సౌకర్యాలు..

▶▶గోదావరి పుష్కరాలకు మరో 40కోట్ల రూపాయలు...

▶▶రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...




**జగిత్యాల, నేటిధాత్రి:** ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసుకొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తో కలిసి శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు.



▶▶ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.....రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కేటాయించాలని అన్నారు. బాసర, కాళేశ్వరం, భద్రాచలంతో ధర్మపురి క్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు. పునర్ నిర్మాణం కోరకు ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి లోని యోగ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రం పరిధిలో ఉన్న నేపథ్యంలో మొదట ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మపురి అగ్రహారం బ్రాహ్మణులు, వేద పండితులతో పాటు పట్టణ ప్రజల అభిప్రాయాలను తీసుకొని ముందుకు సాగుతామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియోజకవర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలిపారు. రూ. 40 కోట్లు బైపాస్ రోడ్లు, పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానున్నయని మంత్రి తెలిపారు.

▶▶ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ....

ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం రూ.10 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా నరసింహ స్వామి ఆలయ ప్రతిష్ఠకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థపతి ప్రసాద్ ఈ సందర్భంగా పునర్నిర్మాణ వివరాలను వివరించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆలయ ఈవో శ్రీనివాస్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి బ్రాహ్మణులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ--2026 ప్రవేశ పరీక్ష

▶▶పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్...



**జగిత్యాల, నేటిధాత్రి:** నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో (నీట్ పీజీ --2026) ప్రవేశ పరీక్షను ఆగస్టు 30వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో ( సి బి టి ) ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒకే షిఫ్టులో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని జేఎన్‌టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నాచుపల్లి, కొండగట్టు, కొడిమ్యాల మండలంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 8.30 వరకు అభ్యర్థులు ఎగ్జామ్ సెంటర్ నందు రిపోర్ట్ చేయాలి. పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలఅధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు, సైబర్ పోలీసుల ద్వారా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే సమాచార వ్యాప్తిని పర్యవేక్షించాలని సూచించారు.పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ విద్యుత్ ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖకు సూచించారు. అభ్యర్థుల రాకపోకలకు అనుగుణంగా తగిన సంఖ్యలో ఆర్టీసీ బస్సులను నడపాలని, పరీక్ష కేంద్రం పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష సమయంలో అంతరాయం లేని ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతోపాటు సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పరీక్ష ఏర్పాట్లను వ్యక్తిగతంగా పరిశీలించి, ఏవైనా లోపాలు ఉంటే పరీక్ష ప్రారంభానికి ముందే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌లో పేర్కొన్న సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు అభ్యర్థులు, తల్లిదండ్రులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# నేపాల్ వరదల్లో మరో విషాదం

▶▶ఆచూకీ లేని ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సిఇవో...

▶▶లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ కోసం ముమ్మర గాలింపు...

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతైంది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. కాగా.. నేపాల్-చైనా సరిహద్దు ప్రాంతంలో ఈ నెల 26న సంభవించిన జల ప్రళయంలో పలు రహదారులు, వంతెనలు, భవనాలు కొట్టుకుపోయాయి. ముఖ్యంగా నేపాల్‌లోని రసువా జిల్లా, చైనాలోని టిబెట్ ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది. సహాయక చర్యలకు ప్రతికూల వాతావరణం, దెబ్బతిన్న రవాణా, సమాచార వ్యవస్థలు సవాలుగా మారాయి. ఈ విపత్తు కారణంగా వందలాది మంది భారతీయుల ఆచూకీ గల్లంతైనట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. సుమారు 320 మంది భారతీయులు ఇంకా అందుబాటులోకి రాలేదని వెల్లడించింది. అటు చైనాలో సుమారు 400 మంది భారతీయులు చిక్కుకున్నప్పటికీ సురక్షితంగా ఉన్నారంది. ఆయా కుటుంబ సభ్యులు వారితో కాంటాక్ట్‌లో ఉన్నారని తెలిపింది. చైనా వైపు చిక్కుకున్న వారిలో కొంతమంది ఇప్పటికే నేపాల్‌కు చేరుకున్నారు. తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులు కూడా సురక్షితంగా ఢిల్లీ చేరుకున్నారు. నేపాల్‌లో సహాయక చర్యలు కొనసాగుతుండగా, గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం భారత దౌత్య అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గోపిశెట్టి ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్‌కు నాయకత్వం వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యూహరచన, సాంకేతికత, కార్యకలాపాలు, డిజిటల్ పరివర్తనలో సలహాదారుడిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇన్ఫోసిస్‌లో గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్‌గా, యాక్సెంచర్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

## "నేటిధాత్రి" పత్రికను ఆదరించిన విధంగానే "నేటిధాత్రి 9" " యూట్యూబ్ ఛానల్ " కూడా ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



**డెస్క్,నేటిధాత్రి:**
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:

ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:

మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

- ●“ఉసిరి టీ” తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం
- ●ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



**హైదరబాద్,నేటిధాత్రి:**
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్నీ ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×ఎ% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..

బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. మలబద్దకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం

మన జుట్టును సంరక్షించే అనేక రకాల పౌడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పౌడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి

భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి

ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి

కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి


మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి

మెండి పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి

జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్

ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్

ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు ‘వి’ ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై

డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్

ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

కోబ్రా పోజ్

ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# Mounting Dissatisfaction with 1,000 Days of Congress Rule

**Uproar Over Fee Reimbursement**

The dispute over fee reimbursement arrears—a matter that impacts the syllabus and the future of students—has sparked a major political controversy between the ruling Congress government and the opposition parties (BRS and BJP). Approximately with outstanding dues exceeding ₹ 12,000 crore, private college managements have taken the path of protest, an issue the opposition has seized upon as a key weapon. BRS Working President KTR and Harish Rao have strongly alleged that the Congress government completely halted the release of fee reimbursement funds after assuming power. They criticize the fact that, due to the non-receipt of dues, private college managements are withholding original certificates from students, thereby severely disadvantaging thousands of poor students who have secured opportunities for higher education or employment. BJP leaders allege that the lack of government funds has left private colleges unable to pay staff salaries or electricity bills, pushing them to the brink of closure. Opposition parties are questioning the status of the promise made before the elections under the 'Yuva Vikasam' scheme to provide an 'Education Assurance Card' worth ₹ 5 lakh to every student. As part of a seven-day protest campaign, the BRS has called for state-wide agitations on September 5, in collaboration with student wings.

The Joint Action Committee (JAC) representing engineering, pharmacy, degree, and PG college managements across Telangana has already staged multiple protests. They state that the entire financial burden—including arrears from the previous government's tenure—has fallen upon them, and they warn that if the government does not immediately release at least token funds, they will not hesitate to shut down educational institutions or boycott classes.

**Congress's Counter**

The current Education Minister and government representatives are sharply criticizing the previous KCR administration, holding it responsible for the fee reimbursement crisis. Congress argues that the former government left the state burdened with debt by allowing arrears of approximately ₹ 7,000 crore to accumulate. The Congress government states that, since assuming office, it has already been clearing these dues in installments. The government assures that ₹ 27,663 crore has been allocated to the education sector in the new budget, that all arrears will be paid systematically, and that students need not worry.

**'Rythu Bharosa' Guidelines**

The farming community constitutes a crucial vote bank in Telangana society. Among the promises made by Congress during the Assembly elections, 'Rythu Bharosa' held immense significance. However, even though the government has been in power for over a thousand days, the absence of comprehensive ground-level guidelines and the lack of fund allocation for this scheme have led to intense anxiety and political controversy. In its election manifesto, the Congress party had campaigned vigorously, promising ₹ 15,000 per acre annually (₹ 7,500 per season). Yet, in the actual implementation orders, the government [proposed] an annual amount similar to the old 'Rythu Bandhu' scheme... The Bharat Rashtra Samithi (BRS) and the BJP's farmers' wing are lashing out at the Congress party, accusing it of reneging on its promise, as only ₹ 12,000 (at the rate of ₹ 6,000 per season) is being distributed. During the previous government's tenure, there were allegations that investment support was being disbursed even for hills, hillocks, real estate layouts, and uncultivated or barren lands. To curb this, the current government has implemented strict regulations. Using the 'Bhu Bharati' (Dharani) portal and advanced rover technology, agricultural officials are identifying only those lands that are genuinely under cultivation at the field level. Consequently, the total eligible land area has decreased by approximately 5 lakh acres compared to previous seasons. As funds are being released in phases with priority given to small and marginal farmers (owning between 1 and 5 acres), the disbursement of funds to large landowners is being delayed. Under the 'Rythu Bharosa' scheme, the Congress had promised financial assistance not only to *pattadars* (land titleholders) but also to tenant farmers and agricultural laborers. However, the process of identifying tenant farmers—whether through specific legal provisions or the issuance of Loan Eligibility Cards (LECs)—has become chaotic. Landowners are refusing to sign tenancy agreements out of fear that they might lose their land rights. As a result, there is strong criticism that genuine tenant farmers are still not receiving this assistance. While the government has commendably undertaken the ₹ 2 lakh loan waiver process, thousands of farmers have been excluded due to technical issues—such as ration card linkage requirements and instances where multiple members of the same family hold loans. Consequently, banks are refusing to issue new crop loans to these farmers, forcing them to turn once again to moneylenders.

**Stalled Job Calendar**

The Congress had promised that, upon coming to power, it would release a 'job calendar' with fixed annual dates and fill all vacancies within 100 days. However, even though a thousand days have passed since the government was formed, the failure to implement the job calendar is fueling deep dissatisfaction among the unemployed. According to the election manifesto, the job vacancy calendar was to be released annually on June 2nd—Telangana Formation Day—with recruitment completed by December of the same year. Although the government presented a general report to the House during the budget sessions, it has yet to release a comprehensive calendar detailing the exact number of vacancies per department, notification dates, and examination schedules. Financial experts believe the primary reason for this delay—despite the completion of vacancy identification across departments—is the lack of adequate budgetary provision to handle the additional salary burden that new recruitments would entail. The government dissolved the previous TSPSC board and reconstituted it as TGPSC with a new chairman and members; however, technical glitches in the conduct of examinations persist. The repeated postponement of dates for prestigious exams like Group-1, Group-2, and Group-3 is testing the patience of the unemployed. This cycle of delays has become a major burden for candidates who have been attending coaching centers for a long time and are facing financial ruin while struggling to pay room rents. In its 'Youth Declaration,' the Congress party had announced a monthly unemployment allowance of ₹ 4,000 for every unemployed person until they secured a job. Opposition parties are strongly criticizing the government for failing to allocate any funds for this allowance in the 2026-27 annual budget. It is noteworthy that the government has not even constituted a committee to determine the eligibility criteria for the scheme's beneficiaries.

BRS Working President KTR is questioning the government's actions, alleging that it is stifling the voices of the unemployed and asking what happened to the promise of filling one lakh (100,000) jobs. As part of a seven-day protest program announced by the BRS, state-wide agitations involving unemployed youth and student wings are scheduled for September 5. The BJP Yuva Morcha has already staged multiple protests demanding the implementation of the unemployment allowance and a job calendar, and they are preparing for a joint struggle on this issue in the coming days.

**Government's Clarification**

The Congress government is offering clarifications regarding these criticisms. It maintains that the entire system was corrupted by paper leaks during the tenure of the previous administration and that it will take time to set things right. Chief Minister Revanth Reddy maintains that the recruitment process for several thousand teacher (DSC) and police posts has already been completed transparently, and asserts that further notifications will be issued only after establishing a secure system free from any paper leaks.

**Employee Dissatisfaction and Pending Bills**

Government employees and teachers, who play a pivotal role in state administration, are currently deeply frustrated. Employee unions are voicing their discontent with the government's approach, as their long-standing demands and financial benefits have remained pending for months. Opposition parties are leveraging this issue to increase pressure on the Congress government. The process of implementing the Second Pay Revision Commission (2nd PRC) report—long awaited by employees—and granting Interim Relief (IR) is moving at a snail's pace. During the elections, the Congress party promised to expedite the salary revision process for employees. However, the lack of full implementation of the PRC report and the absence of clarity regarding the IR announcement has led to deep disappointment among the workforce. Arrears for Dearness Allowance (DA) due to employees and pensioners are accumulating over time. Employees are expressing distress that, with multiple DA installments pending, they are not receiving the expected increments in their monthly salaries and are not getting financial support commensurate with rising inflation. Claim bills worth thousands of crores of rupees—covering medical reimbursements, GPF loans, leave encashment and retirement benefits—have been pending in treasuries for months. Employees lament their inability to withdraw funds saved for exigencies such as medical emergencies, children's weddings, and education. Although Chief Minister Revanth Reddy repeatedly announces that salaries and pensions are disbursed to all employees on the first of every month, criticism persists that—at the ground level in certain districts and government departments—salaries are still being received mid-month or with delays, particularly by municipal, outsourced, and contract employees.

**Criticism from the Opposition**

BRS Working President KTR and Harish Rao have already publicly declared their support for the demands of employee and teacher unions. The BRS has pledged full solidarity with the state-wide protests planned by various employee unions for September 10, following the conclusion of their seven-day protest campaign. Meanwhile, the BJP has warned that if pending employee bills are not released immediately, it will not hesitate to join the employees in laying siege to the Secretariat in protest against the government.

**Government's Stance**

In response to this criticism, the Congress government cites its financial constraints. Congress leaders argue that the current financial crisis stems from the previous BRS government plunging the state into a debt of ₹ 7 lakh crore; nevertheless, they maintain that they are not ignoring employee interests. The government states that it has allocated funds for employee welfare through departments such as Home and Panchayat Raj and is formulating plans to clear pending bills in a phased manner.

From a political perspective, while the opposition criticizes the Congress government for stalling by citing the fiscal deficit and debts left by the previous administration, the ruling party defends its position by highlighting key initiatives it has already implemented, such as loan waivers and free bus travel. In any case, with the opposition striving to capitalize on the public dissatisfaction surrounding this 1,000-day milestone, it is imperative for the Congress to further demonstrate its administrative competence to the public in the days ahead.

## నవజాత శిశువుల మెదడుకు 'కూలింగ్' రక్షణ

హైపాక్సిక్-ఇస్కెమిక్ ఎన్సెఫలోపతీకి థెరప్యూటిక్ హైపోథెర్మియా..

పుట్టిన 6 గంటల్లోపు చికిత్స కీలకం



బెంగళూరు, నేటిధాత్రి:

నవజాత శిశువుల్లో ఆక్సిజన్ లోపం కారణంగా సంభవించే మెదడు నష్టాన్ని తగ్గించేందుకు ఆధునిక చికిత్సా విధానాలపై బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ మెడికవర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో 'థెరప్యూటిక్ హైపోథెర్మియా వర్క్‌షాప్' ప్రారంభమైంది. సౌత్ నియోకాన్ సదస్సులో భాగంగా నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల కార్యక్రమంలో దేశ, విదేశాలకు చెందిన సుమారు 950 మంది వైద్యులు పాల్గొంటున్నారు. మొత్తం 12 సమావేశాలను నిర్వహించనున్నారు. జనన సమయంలో మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల హైపాక్సిక్-ఇస్కెమిక్ ఎన్సెఫలోపతీ (హెచ్ఐఈ) ఏర్పడుతుంది. దీని వల్ల నవజాత శిశువుల మెదడుకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో సకాలంలో 'కూలింగ్' లేదా థెరప్యూటిక్ హైపోథెర్మియా చికిత్స అందించడం ద్వారా మెదడు దెబ్బతినే ప్రమాదాన్ని, తద్వారా దీర్ఘకాలిక వైకల్యాల ముప్పును తగ్గించవచ్చని వైద్యులు తెలిపారు. ముఖ్యంగా శిశువు పుట్టిన తొలి ఆరు గంటల్లోనే చికిత్స ప్రారంభించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

**ఆచరణాత్మక శిక్షణ**

హెచ్ఐఈని తొలిదశలోనే గుర్తించడం, చికిత్సకు అర్హులైన శిశువులను ఎంపిక చేయడం, సురక్షితంగా శీతలీకరణ చికిత్స అందించడం, చికిత్స సమయంలో నిరంతర పర్యవేక్షణ, తదుపరి ఫాలోఅప్ వంటి అంశాలపై వైద్యులు, నర్సులకు వర్క్‌షాప్‌లో ఆచరణాత్మక శిక్షణ ఇస్తున్నారు.

**స్థానిక పరిశోధనలకు ప్రాధాన్యం**

నవజాత శిశు సంరక్షణలో పరిశోధనల ప్రాధాన్యాన్ని కూడా ఈ కార్యక్రమం చర్చిస్తోంది. భారతీయ శిశువుల అవసరాలకు అనుగుణంగా స్థానిక పరిశోధనలను ప్రోత్సహించడం, శాస్త్రీయంగా నిరూపితమైన ఉత్తమ చికిత్సా విధానాలను ప్రతి నవజాత శిశు విభాగానికి చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

**వైద్యుల భాగస్వామ్యం**

డాక్టర్ ఆర్. కిషోర్ కుమార్, డాక్టర్ లతీష్ కంబం, డాక్టర్ శివశంకర్ దిగ్గికర్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. సౌత్ నియోకాన్ సదస్సులో భాగంగా జరుగుతున్న ఈ కార్యక్రమం దక్షిణ భారతదేశానికి చెందిన నియోనాటాలజిస్టులు, పీడియాట్రిషియన్లు, నర్సులు తమ వైద్య అనుభవాలు, నూతన చికిత్సా పద్ధతులను పరస్పరం పంచుకునేందుకు కీలక వేదికగా నిలుస్తోంది.




## కష్టకాలంలో తోడుగా నిలిచే స్నేహమే నిజమైన స్నేహం

### బాల్య మిత్రుడు కుమార్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక చేయూత

అమ్మాపురం, నేటిధాత్రి:

బాల్యం నుంచి కలిసి పెరిగి, ఎన్నో మధుర జ్ఞాపకాలను పంచుకున్న బాల్య మిత్రుడి కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలిచారు స్నేహితులు. అమ్మాపురం శివారు కొత్తగూడెం గ్రామానికి చెందిన కుమార్ హైదరాబాద్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన కుటుంబం ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్నేహితులు తమ వంతు బాధ్యతగా ఆర్థిక సాయం అందించారు.

ఈ సందర్భంగా మిత్రులంతా కలిసి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని కుమార్ కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం, వారికి ధైర్యం చెప్పడం తమ స్నేహబంధానికి గుర్తుగా భావిస్తున్నట్లు వారు తెలిపారు.



స్నేహానికి డబ్బుతో విలువ కట్టలేమని, అయితే కష్టాల్లో ఉన్న మిత్రుడి కుటుంబానికి మనస్ఫూర్తిగా చేయూతనివ్వడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు. కుమార్ కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన జి. మధు, ఇ. శ్రీనివాస్, వై. సతీష్, వై. గోపికృష్ణ, వై. దయాకర్, హెచ్. వంశీ, వై. ఆదర్శ్, వై. రామకృష్ణ తదితర స్నేహితులకు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జ్వరం బాధితుల ఇళ్లలో దోమల నివారణ మందు పిచికారి.. ఇంటింటా అవగాహన కల్పించిన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్

వర్ధన్నపేట, నేటిధాత్రి:

డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ సూచించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో శనివారం డెంగ్యూ, మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

గ్రామంలో జ్వరాల బారిన పడిన కుటుంబాల ఇళ్లకు సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ వైద్యాధికారులతో కలిసి వెళ్లారు. ఆయా ఇళ్ల పరిసరాల్లో దోమల నివారణ కోసం టెమీఫాస్, పైరెత్రిన్ మందులను పిచికారి చేయించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను తొలగించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరం,



ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని, స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సలహా తీసుకోవాలని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్, సబ్ యూనిట్ ఆఫీసర్ యాదయ్య, హెల్త్ అసిస్టెంట్ శ్యామ్, ప్రేమ్ ప్రసాద్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999